

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

ఆదివారం 31 ఆగస్టు 2025

పేజీలు 14


## గంగమ్మ ఆశీర్వాదంతో.. కుప్పానికి కృష్ణమ్మ వచ్చింది..



కుప్పం బ్రాంచ్ కెనాల్ వద్ద కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన ముఖ్యమంత్రి



- శ్రీశైలం నుంచి 738 కిలో మీటర్లు ప్రయాణించి కుప్పానికి చేరుకున్న కృష్ణమ్మ

- రాయలసీమను రాళ్ల సీమ కానివ్వను.. రతనాల సీమ చేస్తా..
- వైసీపీ ఓ విషవృక్షం... రాష్ట్రంలో అభివృద్ధిని అడ్డుకుంటోంది
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

5లో..









## అభివృద్ధి పథంలో తిరుపతి ఆర్టీసీ..

తిరుమల ఆలయాన్ని ప్రతిబింబించేలా

బస్టాండు ముఖద్వారం

- ఆధునిక వసతులతో తీరనున్న ప్రయాణీకుల కష్టాలు
- తీరనున్న పార్కింగ్ ఇబ్బందులు
- కొత్త బస్టాండ్‌పై ప్రయాణికులు కొండంత ఆశలు..

2లో..

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి ప్రతిరోజు వేల సంఖ్యలో భక్తులు అటు ప్రయాణికులు తిరుపతికి ప్రయాణం సాగిస్తుంటారు దాంతోపాటు పక్క రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, పాండిచ్చేరి, తెలంగాణ రాష్ట్రాల నుంచి కూడా బస్ సర్వీసులు ఈ తిరుపతి డిపో కి వస్తుంటాయి పోతుంటాయి ఇంత రద్దీగా ఉండే తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ రోజురోజుకి మరి దారుణంగా తయారవుతుంది బస్సులు పెట్టుకోవడానికి స్థలం లేదు టాయిలెట్ పోవడానికి మరుగు దొడ్లు లేవు ద్విచక్ర వాహనాలు కార్లు పార్కింగ్ చేసుకోవడానికి తగువైన స్థలం లేదు, కార్లు పెట్టడానికి అస్సలు స్థలం లేదు, ప్రయాణికులు తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ కి రావాలంటే చాలా ప్రయాసలు పడాల్సి వస్తుంది దీనిపై సూర్య దినపత్రిక తిరుపతి జిల్లా బ్యూరో తిరుపతి రీజినల్ మేనేజర్ జగదీష్ ని ప్రశ్నించగా దీనికి సమాధానం ఈ విధంగా చెప్పారు తిరుపతి లో ప్రస్తుతం తిరుపతి బస్టాండ్ 13.18 ఎకరాల విస్తీర్ణంలో ఉంది, మా రీజనల్ పరిధిలో 11 డిపోలు ఉన్నాయి, మొత్తం 855 బస్సులు ప్రయాణీకులకు అందుబాటులో ఉంటూ ప్రయాణాలు సాగిస్తుంటాయి, శ్రీ శక్తి క్రింద 356 బస్సులు, పల్లెవెలుగు బస్సులు 274, అల్ట్రాటెక్ 5, ఎక్స్‌ప్రెస్ 75.

### అతి త్వరలో నూతన బస్టాండ్ నిర్మాణం..

### ఆర్.ఎం. జగదీష్



**ఇక డిపోల వారీగా చూస్తే**

అలిపిరి డిపో 147, తిరుమల డిపో 93, మంగ ళం డిపో 89, శ్రీకాళహస్తి డిపో 100, పుత్తూరు డిపో 80,సత్యవేడు డిపో 49, గూడూరు డిపో56, సూళ్లూరు పేట డిపో 36, వాకాడు డిపో 44,వెంకటగిరి డిపో 58 మొత్తం 855 బస్సులు ఇందులో ఆర్టీసీ బస్సులు 661,అద్దె బస్సులు 194 ఉన్నాయి, ఇవ్వి కాకుండా ప్రక్క జిల్లాల నుంచి ప్రక్క రాష్ట్రాల నుంచి వందల సంఖ్యలో ఈ తిరుపతి ఆర్టీసీ బస్టాండుకు వస్తుంటాయి పోతుంటాయి. తిరుపతి పట్టణం లో రాత్రి పూట బస చేయడానికి బస్సులు పెట్టు కోవడానికి ఖాళీ జాగాలు లేవు, తగినంత స్థలం లేక ప్రయాణీ కులకు తగినన్ని వసతులు కల్పించ లేక పోతున్నానమని టాయి లెట్స్, వాహన పార్కింగ్ విషయంలో ఏమి చెయ్యలేక పోతున్నామని అతి త్వరలో నూతన బస్టాండు ఏర్పాటు నిర్మాణం జరుగుతుందని రీజినల్ మేనేజర్ జగదీష్ మేజర్‌న్యూస్‌కు తెలిపారు.

## అక్కడ ఏం జరుగుతోంది..!

## భావి భారతానికి కార్పొరేట్ గొడ్డలిపెట్టు..




5లో

జిల్లాలో ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో చదువుతున్న విద్యార్థుల పరిస్థితి దయనీయంగా తయారవుతోంది. ఎంతో మంది విద్యార్థులు యాజమాన్యాల ఒత్తిడిని తట్టుకోలేక మానసిక రోగులువుతున్న విషయాన్ని గుట్టు చప్పుడు కాకుండా ప్రైవేటు సంస్థలు దాచడం సంచలనం సృష్టిస్తోంది. తల్లిదండ్రులు సైతం ఇందులో బాధ్యులు కావడం ఆశ్చర్యానికి గురిచేసే అంశం. ప్రధానంగా 5ఏళ్ల వయస్సు పిల్లల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలు మానసిక రోగులుగా మారుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. తల్లిదండ్రులు ఇద్దరు ఉద్యోగులుగా ఉండటం, పిల్లలు సెల్ ఫోన్ కు అడిక్ట్ అవడంతో ఒకటో తరగతి పిల్లలను సైతం ప్రైవేటు పాఠశాలలో చేర్పించి అక్కడే హస్టల్స్ లో ఉంచడంతో ఈ పరిస్థితి నెలకుంటోంది. ॥తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్॥



# అభివృద్ధి పథంలో తిరుపతి ఆర్టీసీ

మొదటిపేజీ తరువాయి

భక్తుల రాకపోకలతో రద్దీగా ఉంటున్న తిరుపతి బస్టాండు తిరుమలకు ఇక్కడినుంచే వెళ్లాలి. దీంతో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు రష్‌గా ఉంటాయి. అయితే.. ఎప్పుడో నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్.. ప్రస్తుతం ఇరుగ్గా ఉంటోంది. ఈ నేపథ్యంలో.. తిరుపతిలో ఇంట్రా మోడల్ బస్ టెర్మినల్ నిర్మించడానికి చర్యలు చేపట్టారు, తిరుమల శ్రీవారి దర్శనానికి నిత్యం భారీగా భక్తులు తరలివస్తుంటారు. రద్దీకి తగ్గట్టు తిరుపతిలో వసతులు లేవు. దీంతో అన్ని వసతులు ఒకే చోట లభించేలా చర్యలు చేపట్టారు. తిరుపతిలో ఇప్పుడున్న బస్టాండ్ స్థానంలోనే ఇంట్రా మోడల్ బస్ టెర్మినల్ నిర్మించనున్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో బస్టాండ్, దానిపై 10 అంతస్తుల్లో హోటళ్లు, రెస్టారెంట్లు, డార్మెటరీల నిర్మాణం చేపట్టనున్నారు. **దీనికి సంబంధించిన 10 ముఖ్యమైన అంశాలు..**

**1.** తిరుపతిలో ఇంట్రా మోడల్ బస్ టెర్మినల్ నిర్మాణ ఈ ప్రాజెక్టుకు రూ.500 కోట్లు వ్యయమవుతుందని అంచనా వేశారు. ఇందులో ఆర్టీసీ తన స్థలాన్ని కేటాయిస్తుండగా.. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ కొంత సొమ్ము, మరో ప్రైవేటు గుత్తేదారు సంస్థను ఎంపిక చేసి దాని ద్వారా కొంత డబ్బు వెచ్చించనున్నారు.

**2.** ప్రస్తుతం తిరుపతి బస్టాండ్ 13.18 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. అందులో 12.19 ఎకరాల్లో ఇంట్రా మోడల్ బస్ టెర్మినల్ నిర్మించనున్నారు. ప్రస్తుతం బస్టాండ్‌కు మూడు వైపులా రోడ్లు ఉన్నాయి. కొత్తగా నిర్మించే టెర్మినల్‌కు మాత్రం.. నాలుగు వైపులా రోడ్లు ఉండేలా డిజైన్ చేశారు.

**3.** సెల్లార్‌లో 2 అంతస్తులు ఉంటాయి. దీన్ని బైక్‌లు, కార్ల పార్కింగ్‌కు కేటాయిస్తారు. గ్రౌండ్ ఫ్లోర్ మొత్తం బస్టాండ్‌కు కేటాయిస్తారు. 98 ప్లాట్‌ఫామ్‌లతో భారీ బస్టాండ్ నిర్మిస్తారు. అదనంగా 50 బస్సులు పార్కింగ్ చేసేలా, విద్యుత్ బస్సుల ఛార్జింగ్‌కు కూడా వీలుండేలా ఏర్పాట్లు చేయనున్నారు.

**4.** మొదటి, రెండో అంతస్తుల్లో కొంతభాగం ఆర్టీసీ కార్యాలయాలకు కేటాయించగా.. మిగిలిన స్థలాన్ని ఫుడ్‌కోర్టులు, దుకాణాలు కేటాయిస్తారు. మూడో అంతస్తు కేవలం సర్వీసెస్ కోసం వదిలేస్తారు. భవనానికి సంబంధించి విద్యుత్ నిర్వహణ, సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్ వంటివి ఇందులో ఉంటాయి.

**5.** నాలుగు నుంచి ఏడో అంతస్తు వరకు హోటళ్లు, రెస్టారెంట్లు, డార్మెటరీలు, ఇతర వాణిజ్య అవసరాలకు కేటాయించనున్నారు. ఎనిమిది, తొమ్మిది, పదో అంతస్తుల్లో కమర్షియల్‌గా బ్యాంకులు, ఏదైనా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల కార్యాలయాలు.. ఇతర అవసరాలకు కేటాయించేలా నిర్మాణం చేపట్టనున్నారు.

**6.** దీని పదో అంతస్తుపైన హెలిప్యాడ్ నిర్మాణం చేయనున్నారు. మొత్తంగా 1.54 లక్షల చదరపు అడుగుల మేర బిల్టప్ ప్రాంతం ఉంటుంది. ఈ ప్రాజెక్టుకు విలువైన స్థలాన్ని కేటాయిస్తుండటంతో.. ఆర్టీసీ నిధులేమీ వెచ్చించదని తెలుస్తోంది.

**7.** ఈ భారీ ప్రాజెక్టు పూర్తయి అందుబాటులోకి వచ్చాక.. హోటళ్లు, రెస్టారెంట్లు, డార్మెటరీలు, బ్యాంకులు, కార్యాలయాలు.. తదితరాలకు స్పేస్ కేటాయింపు ద్వారా వచ్చే రాబడిలో.. ఆర్టీసీ, ఎన్‌హెచ్‌ఎల్‌ఎంఎల్, గుత్తేదారు సంస్థల్లో ఎవరికి ఎంత వాటా అనేది ఒప్పందం చేసుకుంటారు.

**8.** కొత్తగా బస్ టెర్మినల్ నిర్మాణ సమయంలో.. ప్రస్తుత బస్టాండ్‌ను రెండు, మూడు చోట్లకు మార్చనున్నారు. కొన్ని బస్సులను మంగళం డిపోకి, అలిపిరి సమీపంలో టీటీడీకి చెందిన స్థలం, తిరుచానూరు మార్గంలో కొన్ని చోట్ల తాత్కాలిక బస్టాండ్లులా ఏర్పాట్లు చేయాలని అధికారులు భావిస్తున్నారు.

**9.** తిరుమలకు వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకొని.. ఆర్టీసీతో కలిసి ఎన్‌హెచ్‌ఎల్‌ఎంఎల్ ఈ బస్ టెర్మినల్ నిర్మాణానికి ముందుకొచ్చిందని సమాచారం అందుకే డిజైన్ రూపొందించే బాధ్యత రైల్ ఇండియా టెక్నికల్ అండ్ ఎకనమిక్ సర్వీమిటెడ్‌కు అప్పగించారని తెలుస్తుంది.

# శక్తి గణపతికి అభిషేకాలు విశేషపూజలు



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రామచంద్రపురం మండలం లోని రాయల చెరువు కట్ట సమీపంలోని వెలసి ఉన్న స్త్రీశక్తి పీఠంలో శనివారం శక్తి గణపతికి విశేష పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. కుర్తాళం పీఠాదిపతి సిద్దేశ్వరానంద భారతి మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి స్త్రీశక్తి పీఠాధిస్వరి మాతాజీ శ్రీశ్రీశ్రీ రమ్యానంద భారతి స్వామిని వారి ఆధ్వర్యంలో శక్తి గణపతికి విశేష ద్రవ్యములతో పంచామృత అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు లక్షమోదకాలతో నిర్వహిస్తున్న హోమాలలో భాగంగా నాలుగవ రోజు 11, 116 మోదకామునతో స్త్రీవజ్ర బైరవ గణపతి హోమం ఘనంగా నిర్వహించారు. అనంతరం మరకత శక్తి కాళీ దేవికి మలయాళ హనుమంతునికి పంచామృత అభిషేకం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. స్త్రీశక్తి పీఠాధిస్వరి పూజ మాతాజీ వారి చేతులు మీదుగా భక్తులకు మంత్రోపదేశం చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 3000 మందికి భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శక్తి పీఠం ఆలయ కార్య నిర్వాహకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులు నవంబర్ లోపు పూర్తి కావాలి

**- స్మార్ట్ సిటీ ఎం.డి, కమిషనర్ ఎన్.మౌర్య**



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** నవంబర్ నెలలోపు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులను పూర్తిస్థాయిలో అందుబాటులోనికి తీసుకురావాలని స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య అధికారులను ఆదేశించారు. తిరుపతి స్మార్ట్ సిటీ మిషన్ ద్వారా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ పనుల పురోగతిపై శనివారం మేనేజింగ్ డైరెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని అన్ని ప్రధాన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. సెప్టెంబర్ చివరిలోపు తాత్కాలిక కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులు పూర్తి కావాలని సంబంధిత ఏజెన్సీ అధికారులను ఆదేశించారు. అక్టోబర్ రెండవ వారంలో గో లైవ్ ప్రారంభం కావాలని, నవంబర్ నెలాఖరుకు అన్ని పనులు పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించినారు. ఈ సమీక్షా సమావేశం సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఈ.ఈ. రవి, డి.ఈ. రాజు, ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.




## ఆసియాలోని అతిపెద్ద కెనాల్‌ను పూర్తి చేసిన

# ఘనత ముఖ్యమంత్రికే దక్కింది



- హెచ్‌ఎన్ఎస్ఎస్ ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేస్తున్న ముఖ్యమంత్రి
- నిరంతరం ఈ ప్రాంత అభివృద్ధికై ముఖ్యమంత్రి ఆరాటం
- రాష్ట్ర జలనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఆసియా లోని అతిపెద్ద కెనాల్‌ను పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు నిమ్మల రామానాయుడు అన్నారు. శనివారం మధ్యాహ్నం కుప్పం పట్టణం పరమసముద్రం చెరువు సమీపంలో ఏర్పాటు చేసిన జలహారతి బహిరంగ సభలో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి మాట్లాడుతూ ఆసియాలోనే అతిపెద్ద కెనాల్‌ను పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. హెచ్‌ఎన్ఎస్ఎస్ ద్వారా కరువు ప్రాంతమైన రాయలసీమను ముఖ్యమంత్రి సస్యశ్యామలం చేస్తున్నారన్నారు. నిరంతరం ఈ ప్రాంత అభివృద్ధి కై ముఖ్యమంత్రి ఆరాట పడుతున్నారన్నారని, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి కరువు ప్రాంతమైన రాయలసీమను రతనాలసీమగా మార్చాలని నాటి స్వర్గీయ నందమూరి తారకరామ రావు నుండి, నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి వరకు తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా, కేసి కెనాల్, హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సి, మైలవరం, జీడిపల్లి, గొల్లపల్లి, చిత్రావతి తదితర జలాశయాలకు అత్యంత నిధులు ఖర్చు చేసిన ప్రభుత్వం తమదేనన్నారు. 1999 జూలై 9న ముఖ్యమంత్రి చేతుల మీదుగా హంద్రీ నీవా కాలువ పనులకు భూమి పూజ జరిపారని, తిరిగి ఆయన చేతుల మీదుగా పూర్తి చేసి కుప్పం నీరందించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకున్నారన్నారు. 738 కి.మీల పొడవున హంద్రీ నీవా కాలువకు 732 మీల ఎత్తుకు 27 లిఫ్టుల ద్వారా ఆసియాలోనే అతిపెద్ద కెనాల్‌ను పూర్తి చేసి అభినవ శ్రీకృష్ణదేవరాయులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నిలిచారని అభివర్ణించారు. ఓటు వేసేవారు అభివృద్ధికే పట్టం కట్టాలన్నారు. గత పాలకులు తమ 5 సం.ల పాలనలో ఏనాడు ఒక తట్ట మట్టిని కూడా వేయలేదని, వారి విధ్వంసకర పాలనలో పోలవరం డయాఫ్రమ్ వాల్ ధ్వంసం అయ్యిందని, అన్నమయ్య, పులిచింతల గేట్లు కొట్టుకుపోయిందని, హెచ్‌ఎన్ఎస్ఎస్ మోటారు బిల్లులను కూడా గత ప్రభుత్వం చెల్లించలేదన్నారు. తద్వారా రాయలసీమకు తీరని ద్రోహం చేసిన ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్ నిలిచారన్నారు. సినిమా సెట్టింగ్‌లతో హంద్రీనీవా కాలువ ప్రారంభించి హెలికాప్టర్ వరకు వెళ్ళేలోపే కాలువలో నీరు ఇంకిపోయిందని దుయ్యబట్టారు. అలాగే అత్యంత వెనుకబడిన ప్రాంతమైన ప్రకాశం జిల్లాలోని వెలుగొండ ప్రాజెక్ట్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి పుట్టిన రోజున శ్రీకారం చుడితే ఎన్నికలకు ముందు పనులు పూర్తి చేయకనే జాతికి గత ముఖ్యమంత్రి అంకితం చేశారన్నారు. వారిదంతా అబద్ధపు సంక్షేమన్నారు. రాయలసీమను రతనాల సీమగా మార్చే బాధ్యతను తీసుకున్న ముఖ్యమంత్రికి రాయలసీమ ప్రాంత ప్రజలు అండదండలందించాలన్నారు. 19 నియోజకవర్గాల్లోని ప్రతి చెరువుకు నీరందించాలన్నారు. ఆయన మంత్రివర్గంలో తాను పని చేయడం తన భాగ్యమన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ కోట్లమంది జీవితాలను ముఖ్యమంత్రి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రాష్ట్ర భవిష్యత్తును మార్చుతున్నారన్నారు. కుప్పం నియోజకవర్గ ప్రజల ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ కృష్ణా జలాలను హంద్రీ నీవా ద్వారా కుప్పం కు తీసుకురావడం జరిగిందన్నారు. నాడు స్వర్గీయ ఎన్టీఆర్ సంకల్పం చేస్తే హంద్రీ నీవా ద్వారా జలాలను తెచ్చేందుకు సంకల్పం చేస్తే దాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి సాకారం చేశారన్నారు. ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు మాట్లాడుతూ.. శ్రీశైలం నుండి 735 కి.మీ.ల ప్రయాణం చేసి చివరి మైలు కుప్పంలోని పరమసముద్రం కు కృష్ణా జలాలు చేరిందన్నారు. తద్వారా వ్యవసాయం చాలా బాగా పెరగడమే కాకుండా భూగర్భ జలాలు కూడా పెరుగుతుందన్నారు. అనంతరం సభా వేదిక సమీపంలో కుప్పం ప్రాంత అభివృద్ధి సంస్థ మరియు ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుప్పం ప్రకృతి దర్శిని వాహనాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించి కుప్పం ప్రకృతిదర్శిని బ్రౌచర్ ను ఆవిష్కరించారు. అలాగే కుప్పం పురపాలక సంఘం ఏర్పాటు చేసిన సచ్చ రథంను, బసవతారకం ఇండో - అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి మరియు పరిశోధనా సంస్థ, కుప్పం ప్రాంత అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్యాన్సర్ వ్యాధి అవగాహన, ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరానికి సంబంధించిన కార్యక్రమంలో భాగంగా సంచార స్క్రీనింగ్ వాహనాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు. అలాగే నిరుద్యోగ నిర్మూలనలో భాగంగా స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి మరో ఆరు పరిశ్రమలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు.



## ఇంటర్ స్కూల్స్ ఫెస్ట్ సమాచార పత్రిక ఆవిష్కరణ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** యుఎస్‌ఓ ఇంటర్ స్కూల్స్ ఫెస్ట్-2025 సమాచార పత్రికను వరదరాజ నగర్ లోని విశ్వం సైనిక్ నవోదయ పోటీ పరీక్షా కేంద్రంలో యుఎస్‌ఓ వైస్ ప్రెసిడెంట్ కే.వి. త్యాగరాజన్, విశ్వం విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్ రెడ్డిలు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 22న జీవ కోనలోని విశ్వం హైస్కూల్ వేదికగా యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైజేషన్ ఇంటర్ స్కూల్స్ ఫెస్ట్ నిర్వహిస్తామన్నారు. ఈ ఫెస్ట్‌కు రాష్ట్రంలోని 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు. ఇందులో చిత్రలేఖనం, వక్తృత్వ, జానపద నృత్యం, నాటక ప్రదర్శన, విజ్ఞాన ప్రదర్శన వంటి అంశాలపై పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. యుఎస్‌ఓ ఇంటర్ స్కూల్స్ ఫెస్ట్ లో విద్యార్థులు దాగి ఉన్న ప్రతిభను వెలుగులోకి తీసుకురావడంతో పాటు విజ్ఞానం, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను పెంపుకు గొప్ప వేదికగా నిలుస్తుందని ఎన్.విశ్వచందన్ రెడ్డి తెలిపారు. పూర్తి వివరాలకు 8688888802, 7093473533 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని సూచించారు. ఇందులో యూఎస్‌ఓ సభ్యులు డా.ఎటి.శ్రీనాథ శర్మ, ఎం.వెంకటరమణ నాయుడు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో ఏపీ దేవాంగ సంక్షేమ సంఘం ప్రముఖులు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు పూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, రాష్ట్ర దేవాంగ ప్రముఖులు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం స్వామి అమ్మవాలను దర్శించుకున్నారు. వారికి దేవాంగ సంక్షేమ సంఘం నేత పులి రామచంద్రయ్య దర్శనం ఏర్పాట్లు చేశారు. శ్రీకాళహస్తి చాముండేశ్వరి దేవి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కరపేటలో విజయ గణపతి ఆలయంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేశారు. శ్రీకాళహస్తి భాస్కరపేటలో విజయ గణపతి ఆలయంలో నాలుగో రోజు సందర్భంగా గణేష్ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న దేవాంగ ప్రముఖులు బండారు రవి, గౌరబత్తుని జగదీష్ ,పులి హేమ సుందర్, గుంటూరు నాగరాజు, అప్పిని సుధాకర్, కటికల రమేష్, పులి హరి, పులి సుమంత్ కుమార్ పేనేటి మోహనకృష్ణ వి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వన వేణుగోపాలస్వామికి క్షీరాభిషేకం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి-ఆదారెడ్డి పల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామి వారికి శనివారం. క్షీరాభిషేకంతో పాటు అభిషేక పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదానం జరిగింది.

## పెరుమాళ్ళపల్లిలో స్మార్ట్ కార్డుల పంపిణీ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని పెరుమాళ్ళపల్లి గ్రామంలో ఎమ్మెల్యే,విప్ డాక్టర్ వి ఎం థామస్ ఆదేశాల మేరకు మాజీ టిడిపి ఎంపీటీసీ మోహన మురళి స్మార్ట్ కార్డులను శనివారం పంపిణీ చేశారు. లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం స్మార్ట్ కార్డులను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శశికళ ఆనంద రెడ్డి, విఆర్‌ఓ నరసింహారెడ్డి,టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు బోడి రెడ్డి రామకృష్ణారెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, చౌక దుకాణ డీలర్ మధుసూదన్ రెడ్డి, టిడిపి నాయకులు చంగల్పన్ రెడ్డి, తిరుమల రెడ్డి,వెంకటేష్,శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భాను ప్రకాష్



**నగరి, మేజర్‌న్యూస్:** నింద్ర మండలం లో రూ . 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న నింద్ర పి. హెచ్. సి నందు బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ (ఆసుపత్రి ల్యాబ్ ) భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అధికారులు, సిబ్బందులు పాల్గొన్నారు.

## కార్వేటి నగరంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను ప్రతిష్టాత్మకంగా స్మార్ట్ కార్డ్ రూపంలో రూపొందించి ప్రజలకు సులభతరం చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు గంగాధర నెల్లూరు నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ డాక్టర్. వి.ఎం. థామస్ సూచనల మేరకు, రేషన్ షాపుల వద్ద ప్రజలకు రేషన్ స్మార్ట్ కార్డులను మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు రవి యాదవ్ ఆధ్వర్యంలో కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు సోమశేఖర్, గ్రామ కమిటీ అధ్యక్షులు జగన్నాథం, రేషన్ డీలర్ సత్య జగన్నాథం, పిఏసిఎస్ సీఈవో దుష్యంత్ రెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ మానస, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలి

### - ఎమ్మెల్యే డాక్టర్ పాశం



**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ వైద్యులు పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని ఎంఎల్ఏ డాక్టర్ పాశం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం ఉదయం ప్రాంతీయ వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నా సంతృప్తికర పరిస్థితులు ఉండం లేదన్నారు. కోట్లాది రూపాయల ప్రజా ధనం ఖర్చు చేస్తున్నా లక్ష్యం నెరవేరడం లేదన్నారు. వేతనాలు పొందుతున్న వైద్యులు పేద ప్రజలకు సేవ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. నియోజవర్గ కేంద్రంలో ఉన్న ప్రాంతీయ వైద్యశాలలో అన్ని వసతులు కల్పించేందుకు తానెప్పుడు ముందుంటానని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యశాలలో అన్ని పరికరాలు ఉన్నా ఆ విధంగా సేవలు ప్రజలకు అందడం లేదని పేర్కొన్నారు. ఇది కేవలం ప్రసూతి ఆసుపత్రిగా మాత్రమే మిగిలి పోతుందని మహిళలకు గర్భకోశ వ్యాధులు వచ్చినా ఇక్కడ శస్త్ర చికిత్సలు చేయడం లేదంటే ఆ వైద్య నిపుణులు ఇక్కడ ఉండి ప్రయోజనం ఏమిటన్న ప్రశ్నలు వస్తున్నాయి. కేవలం ఓపి సేవలు మాత్రమే అందుతున్నాయని మిగిలిన ఏ కేసు వచ్చినా నెల్లూరుకు రెఫర్ చేయడం ఎంత వరకు సబబన్న ప్రశ్నలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రహరీ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆసుపత్రి నుంచి వెళ్లే మురుగు కాల్వల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ నిర్వహిస్తున్న వార్డులో మౌలిక సౌకర్యాలు కల్పనకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. 100 పడకల ప్రాంతీయ వైద్యశాల నిర్మాణం త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ప్రాంతీయ వైద్యశాల ముందు భాగంలో ఉన్న ఖాళీ స్థలం వినియోగించుకుని వాణిజ్య సముదాయం నిర్మాణం చేసేందుకు కృషి చేస్తే ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పనకు దోహదం చేస్తుందని తెలిపారు. సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇంకా ఈ సమావేశంలో సూపరింటెండెంట్ పరీనా, కమిటీ సభ్యులు శీలం కిరణ్‌కుమార్, బిల్లు చెంచురామయ్య, గుండాల భారతి, తెలుగుదేశం నాయకులు అబ్దుల్ రహీమ్, ఇజ్రాయేల్‌కుమార్, ఆసుపత్రి వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక చవితి సంబరాల్లో ఎమ్మెల్యే పాశం



**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పలు వార్డుల్లో నిర్వహిస్తున్న వినాయక చవితి సంబరాల్లో ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్‌కుమార్ పాల్గొన్నారు. శనివారం ఉదయం పట్టణంలోని సొసైటీ, రాణీపేట, గమళ్లపాలెంలో వినయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎంఎల్ఏకి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు ఆశీర్వచనం అందించారు. అనంతరం ఆయా మండపాల వద్ద నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం నాయకులు శీలం కిరణ్‌కుమార్, బిల్లు చెంచురామయ్య, పులిమిశ్రీనివాసులు, నరసింహకులు, రవికుమార్, మయూరి శ్యామ్‌యాదవ్, అబ్దుల్ రహీమ్, ఇజ్రాయేల్‌కుమార్, రాపూరు సురేంద్ర, వెంకటేశ్వర్లురాజు, పులిమి శివకుమార్, పెంచల్‌రెడ్డి పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో వివాహిత మృతి



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** విద్యుత్ షాక్ తో వివాహిత మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. కార్వేటి నగరం మండలం ఆర్‌కెవివి పేట పంచాయతీ దళిత వాడికి చెందిన నాగరాజు భార్య సుమతి (35) ఈమె ఉదయం పూజ రూమ్ లో దేవుడు చిత్రపటాలు శుభ్రం చేయడానికి వెళ్లింది. దేవుడు రూమ్ లో ఉన్న దేవుని చిత్రపటాలకు జీరో బల్బు దానికి సంబంధించిన వైర్ కట్ కావడంతో ఆ వైరు చేతికి తగలడంతో స్పృహ తప్పి పడిపోవడంతో ఆమెకు వేలు తలకు బలమైన గాయాలు తగలడంతో ఆమెను కుటుంబ సభ్యులు కార్వేటి నగరంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్కు తీసుకొని రావడంతో మార్గమధ్యంలో మృతి చెందింది. ఈమెకు కుమార్తె ఒక కుమారుడు కలదు. అనంతరం అతని భర్త నాగరాజు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ గోవిందస్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతి చెందిన సుమతిని పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. శవపరీక్ష అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## బాలిక మిస్సింగ్ కేసు ఛేదించిన పోలీసులు

**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని 3వ వీధి నాయీ బ్రాహ్మణ కాలనీలో నివసిస్తున్న బండి మస్తానమ్మ కుమార్తె (వయసు 16 సంవత్సరాలు) మిస్సింగ్‌ను పోలీసులు సకాలంలో ఛేదించారు. శనివారం ఉదయం ఉదయం ఇంటి నుండి కనిపించకుండా పోయినట్లు 2వపట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై వెంటనే స్పందించిన సిఐ శ్రీనివాస్ ఎస్ఐ సుబ్రహ్మణ్యం స్టేషన్ సిబ్బందిచే ప్రత్యేక బృందం ఏర్పాటు చేశారు. పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, కేవలం 2 గంటల 30 నిమిషాల్లోనే మైనర్ బాలికను గుర్తించి సురక్షితంగా కుటుంబ సభ్యుల వద్దకు చేర్చారు. ఈ కేసును వేగంగా ఛేదించిన సిఐ. ఎస్ఐ సిబ్బందిని గూడూరు డిఎస్పీ గీతకుమారి అభినందించారు.

## శ్రీవారి సేవలో ఏపీ డిజీపీ హరీష్ కుమార్ గుప్తా



**తిరుమల, మేజర్‌న్యూస్:** వేంకటేశ్వర స్వామిని ఏపీ డిజిపి హరీష్ కుమార్ గుప్తా దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపి విరామ సమయంలో డిజిపి హరీష్‌కుమార్‌గుప్తా స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు . దర్శన అనంతరం రంగనాయక మండపంలో వేదపండితులు వేద ఆశీర్వచనం అందించగా టిటిడి అదనపు ఈఓ వెంకయ్య చౌదరి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.


**ది కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంఘం లిమిటెడ్, కుప్పం**
(సి ఆర్ నెం. 505, కుప్పం -517425, చిత్తూర్ జిల్లా)
యం.డి/రెస్కో/కుప్పం/అడ్మినిస్ట్రేషన్/ఎఫ్.నెం.319/డి. నెం.1097/25 తేదీ. 30.08.2025

**మహాజన సభ సమావేశము**

కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంఘము యొక్క పాలకవర్గము వారి అనుమతితో, అగ్రికల్చరల్ అండ్ కోఆపరేటివ్ డిపార్ట్మెంట్, ఆంధ్రప్రదేశ్ వారి ఉత్తర్వులను అనుసరించి సర్వసభ్యసమావేశము తేదీ. 29.09.2025, సోమవారము ఉదయం 10.30 గంటలకు శ్రీ వి జి ప్రతాప్ కుమార్, చైర్మన్, రెస్కో కుప్పం వారి అధ్యక్షతన, కుప్పం గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణమునందు జరుగును. కావున సంఘపు సభ్యులందరు మహాజనసభకు విచ్చేసి క్రింద కనపరిచిన వివిధ చర్చనీయాంశములు (ఎజెండా) మీద తీర్మానముల ఆమోదం కోరడమైనది.

**కార్యక్రమములు**

1. పాలకవర్గము నివేదిక.
2. కుప్పం రెస్కో సొసైటీ బైలా సవరణ గురించి.
3. కమీషనర్ ఫర్ కోఆపరేషన్ అండ్ రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్, గుంటూరు వారు u/s 51, APCS Act, 1964 ఉత్తర్వుల మేరకు, అడిషనల్ రిజిస్ట్రార్ / విచారణ అధికారి నివేదికను సమర్పించుట గురించి.
4. కాన్సిట్యూషన్ మహాజన సభ గురించి.
5. **ఇతరములు:** చైర్మన్, రెస్కో, కుప్పం వారి అనుమతితో

స్థలము : కుప్పం
తేది : 30.08.2025

పాలకవర్గ అనుమతితో
**మేనేజింగ్ డైరెక్టర్,**
రెస్కో కుప్పం

# పుంగనూరు దేశం పార్టీలో భగ్గుమన్న విభేదాలు

**పార్టీకి కష్టపడిన వారికి కన్నీరు... పడని వారికి పన్నీ రా అంటూ ఆక్రోషం**

**ఒకటైన సీనియర్ లీడర్లు కార్యకర్తలు... పట్టించుకోని నూతన వర్గం**

**రచ్చ సిద్ధమైన సీనియర్ వర్గం.. రాష్ట్ర నాయకత్వం గంగ ప్రవేశం**

**రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి పిలుపు**

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పుంగనూరు తెలుగుదేశం పార్టీలో విభేదాలు బగ్గుమంటున్నాయి. నియోజకవర్గంలో తరతరాలుగా పార్టీ కోసం కష్టపడుతున్న తమను కాదని కష్టపడ్డ వారికి కన్నీరు మిగిలిస్తూ నిన్న మొన్న పార్టీలో వచ్చిన కొత్త వారికి పన్నీరు తాంబూలం అందిస్తున్నారన్న ఆరోపణలతో ఇరువర్గాల మధ్య విభేదాలు భగ్గుమంటున్నాయి. వైయస్సార్ పార్టీకి బలమైన నేతను ఓడించేందుకు పాత వారిని కాదని కొత్తవారిని అధిష్టానం ఎంపిక చేసి గత ఎన్నికల్లో రంగంలోకి దింపిన కొత్త వారు తమకు అవకాశం ఇవ్వలేదే అన్న తీవ్ర అసంతృప్తితో ఉన్న చివరకు అధిష్టాన తీర్పు మేరకు కొత్త వారైనా పర్వాలేదు పార్టీ కోసం కష్టపడి ఆ విజయానికి తీవ్రంగా శ్రమించిన చివరకు పార్టీ కొద్ది వెనుకబడింది. అయినా ఏమాత్రం నిరుత్సాహపడకుండా గతం కంటే ప్రస్తుతం అధిక ఓట్లు రావడంతో పుంగనూరు నియోజకవర్గంలో పార్టీ కీలకంగా మారింది. ఇందుకు ప్రధాన కారణం పుంగనూరు నియోజకవర్గ రూరల్ ప్రాంతం నుండి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఓ బలమైన ప్రజా ప్రతినిధి పార్టీకి అండగా ఉండటమే కాకుండా నియోజకవర్గ పట్టణ ప్రాంతంలో పార్టీ ఆవిర్భావం నుండి పార్టీకి కష్టపడ్డ వారి శ్రమ కూడా ఎంతైనా ఉంది. అయితే ఎన్నికల సమయంలో పార్టీలో చేరి సీనియర్లను ఏమాత్రం పట్టించుకోని కొత్తవర్గం ఎన్నికల్లో కష్టపడిన వారిని వదిలిపెట్టి తమకు అనుకూలమైన వారికి అగ్రతాంబూలం ఇచ్చి వారికి అవసరమైన పనులను చేయిస్తుండటంతో ఇంతకాలం భరించిన సీనియర్ నాయకులు కార్యకర్తలు విధిలేని పరిస్థితిలో రోడ్డుకి ఎక్కాల్సిన పరిస్థితి నెలకొంది. ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన వర్గానికి సంబంధించిన ఓ వ్యక్తికి నియోజకవర్గంలో పట్టులేకపోయినా అతనిని పట్టణ అధ్యక్షుడిగా పేరు నమోదు చేయడం పట్ల తీవ్ర ఆగ్రహానికి గురైన సీనియర్లు బహిరంగంగా పార్టీ అధిష్టానంపై విరుచుకుపడి తమకు న్యాయం జరగలేదని పార్టీలో ఉండి కష్టపడిన వారికి అన్యాయం జరిగిందని, శనివారం మీడియా సమావేశాన్ని కూడా ఏర్పాటు చేసి తద్వారా అధిష్టానానికి తమ గోడును వినిపించుకోవాలని వివరణ ఇవ్వాలనుకున్నారు. అయితే కడుపు చించుకుంటే కాలుపైన పడుతుందన్న చందాన ఒకే పార్టీకి చెందిన తమకు తామే ఇలా బగ్గుమంటూ ఉండటంతో ప్రతిపక్షానికి మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినట్లు అవుతుందని భావించిన అధిష్టానం ఎట్టకేలకు రంగంలోకి దిగి ఇరువర్గాలతో సంప్రదింపులు జరిపి ఇరు వర్గాల వారికి రాష్ట్ర పార్టీ కార్యాలయానికి రావలసిందిగా పిలుపునిచ్చినట్లు తెలుస్తోంది.



కొత్తగా వచ్చి తిరుగుతున్న వారి వెనక తిరుగుతున్న పార్టీకి సంబంధంలేనివారికి కూడా నామినేటెడ్ పద వులకు సిఫార్సు చేయడం ఏమాత్రం సహించమని ఇకపై అధిష్టానంతో తాడోపేడో తేల్చుకుంటామని చెప్పకనే పరోక్షంగా చెబుతున్నట్లు తెలుస్తోంది. పుంగునూరు నియోజకవర్గంలో అధికసంఖ్యలో రెడ్డిసామాజికవర్గం కొంత మేరకు బలంగా ఉన్నా, మైనారిటీ, బిసి బడుగువర్గాలవారు పైకి రాకపోవడం పట్ల కూడా తెలుగుదేశం పార్టీలో తీవ్రఆందోళన చెలరేగిస్తోంది. పార్టీ పరంగా తాము నియోజకవర్గ పరిధిలో తరతరాలుగా సేవలందిస్తున్న కేవలం అగ్రకులాలకు సంబంధించిన వారిని మాత్రమే అధిష్టానం సైతం ఆదరించడం ఎంత మేరకు న్యాయమని పలువురు వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బడుగులపక్షపాతి అయిన తెలుగుదేశంపార్టీ కూడా బడుగులను పుంగనూరు నియోజకవర్గంలో విస్మరిస్తుండడం ఆ వర్గాల నాయకులు కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు. వీటన్నిటిని బట్టి చూస్తుంటే పుంగునూరు నియోజకవర్గంలో వర్గపోరుతో పాటు వర్గ విభేదాలు ఇకపై ఏవిధంగా బగ్గుమనున్నాయో వేచి చూడవలసిన పరిస్థితి నెలకొంది.




# గుంతుల రోడ్డుకు మహర్దశ

**వి.కోట, మేజర్‌న్యూస్:** సూర్య దినపత్రికలో ఈనెల 20వ తేదీ బుధవారం గుంతలరోడ్డు.. ఆదమరిస్తే అంతే సంగతులు అన్న శీర్షికన కథనం రావడంతో స్పందించిన స్థానిక ఆర్అండ్‌బి శాఖ అధికారులు వెంటనే గుంతలు పూడ్చడంకు చర్యలు చేపట్టారు. ఈ మార్గాన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పం పర్యట నిమిత్తం ఈ రోడ్డుమీదగానే వస్తూనే ఉంటారు. అదేవిధంగా వి.కోట మార్కెట్కు 50వేలు వచ్చే ప్రజలు, అదేవిధంగా తమిళనాడు చెన్నై, వేలూరు, ఆంబూరు, పేర్నం బట్, ఆంధ్ర నుంచి తిరుపతి చిత్తూరు పలమనేరు వి.కోట ప్రజలు అనునిత్యం బెంగళూరుకు వాళ్ళ అవసరాలు నిమిత్తం ఎక్స్ప్రెస్‌హైవే ప్రవేశం ఉండడంతో వి.కోట నుండి బెంగళూరుకు 30 నిమిషాల్లో బెంగళూరుకి చేరుకునే అవ కాశం ఉండడంతో ప్రతి ఒక్కరూ వి.కోటమార్గం గుండానే వెలవలసి వస్తుంది. గుంతల రోడ్డువలన ప్రజలు నానాఅవస్తులు పడేవారు. అదేవిధంగా వి.కోట వ్యవసాయ మార్కెట్‌కు మూడు రాష్ట్రాల నుండి రైతులు పండించిన పంటలు వీకోట మార్కెట్ తీసుకువచ్చేవాళ్లు రైతులు కూడా గుంతలరోడ్డు వలన నానా ఇబ్బందులు పడేవారు. సూర్యదినపత్రికలో గుంతుల రోడ్డు ఆదమరిస్తే అంతే సంగతులు అనే శీర్షిక సూర్య దినపత్రికలో రావడంతో అధికారులు ఉటా ఉట్టిన రోడ్డు వేయడం ప్రారంభించారు. ప్రజలు రోడ్డు వేస్తున్నారని తెలుసుకోవడంతో ప్రతి ఒక్కరు సూర్య రిపోర్టర్‌పైన మండల వాసులు హర్షని వ్యక్తం చేస్తున్నారు. దీర్ఘకాలంగా గుంతలోమయమైన రోడ్డు పైనే పాలకులు పాలకులు అనునిత్యం ప్రయాణించే వారు కానీ అధికారుల్లో పాలకొల్లు చలనం రాకపోవడంతో గుంతలో ప్రజలకు, ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలిగేది ఇప్పుడు గుంతలు పూడ్చడంతో అసౌకర్యం తొలగిందని స్థానికులు చెప్పుకుంటున్నారు.


గుంతల రోడ్డు..
ఆదమరిస్తే
అంతే సంగతులు
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
బెంగళూరు నుండి కుప్పం ప్రయాణించే
రోడ్డు మార్గం గుంతలమయం

# పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్న మహిళ మృతి



**చౌడేపల్లిరూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని పెద్దయల్లకుంట్ల గ్రామపంచాయతీ, యల్లకుంట్ల ఎస్సీ కాలనీకి చెందిన నాగమణి అనబడే లీలావతి(40) అనే మహిళ తన భర్త చనిపోయినప్పటి నుండి మతిస్థిమితం సరిగాలేక పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకుంది. గుర్తించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన మదనపల్లి ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారుఅక్కడ చికిత్స పొందుతూ నాగమణి అనబడే తోటిలీలావతి శనివారం ఉదయం పదకొండు గంటలకు మరణించినదని, ఆమె తండ్రి రామయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు చౌడేపల్లి పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంబించారని ఎస్సై నాగేశ్వరావు తెల్పారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం సదరు మహిళ కు మతిస్థిమితం సరిగాలేదని, గత కొంతకాలంగా చనిపోతానని బెదిరిస్తుండేదని, ఇలా బెదిరించే సమయంలో గ్రామం ప్రక్కనే గల మామిడి తోపులోకి వెళ్ళేదని, ప్రతిరోజు లాగనే కుటుంబ సభ్యులను బెదిరిస్తుందని అనుకున్నామని, ఇంతపని చేస్తుందని అనుకోలేదని బంధువులు తెలిపారు.

# తహసీల్దార్‌గా సయ్యద్ ఇక్బాల్



**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు నూతన తహసీల్దారుగా సయ్యద్ ఇక్బాల్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉండి, రెవెన్యూ పరంగా పనులు జరిగేలా చూస్తాం అన్నారు. తాను జిల్లా కలెక్టరేట్లో పిజిఆర్ఎస్‌లో పని చేశానన్నారు. వరికుంటపాడు, కందుకూరు, తడ మండలాలో తహసీల్దారుగా పనిచేశానన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం లక్ష్యంగా పనిచేస్తానన్నారు.

# మాజీ మంత్రి కాకాణిని సన్మానం

**ఓజిలి, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని సూళ్లూరుపేట వైకాపా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యలతో ఓజిలి మండల కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాషా మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాషాను ఆప్యాయంగా పలకరించారు.



# మధుమోహన్ దాస్ సేవలు శ్లాఘనీయం

**అంగరంగ వైభవంగా పదవీ విరమణ కార్యక్రమం**

**ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఎంపిపి పోలంరెడ్డి**

**పలువురు ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు వెల్లువ**



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని అనకవోలు, నెలబల్లి, పునబాక, కలవకూరు ఇలా వివిధ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి శనివారం తన పదవకు విరమణ చేపట్టిన పంచాయతీ కార్యదర్శి చికోలు మధు మోహన్ దాస్ సేవలు శ్లాఘనీయమని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి కొనియాడారు. మండలంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శి మధు మోహన్ దాస్‌ను వారి సతీమణి స్వర్ణ కుమారిని ఆయన దుస్సాలవాతో పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ మండలంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన మధు మోహన్ దాస్ తనదైన శైలిలో మంచి పనితీరును కనబరచారని అభినందించారు. తన విధులను అత్యంత సమర్ధవంతంగా, బాధ్యతతో నిర్వర్తించేవారని చెప్పారు. అంకితభావం, నిబద్ధతకు మధు మోహన్‌దాస్ ప్రతిరూపమన్నారు. నేటి తరం ఉద్యోగులు ఆయన పనితీరును చూసి స్ఫూర్తి పొందాలని కోరారు. మండలంలో ఉన్న కొద్దిపాటి సమర్ధవంతమైన అధికారుల్లో మధు మోహన్ దాస్ ఒకరని కొనియాడారు. మధుమోహన్‌దాస్ ఉద్యోగ విరమణ చేసినప్పటికీ, అవసరమైతే భవిష్యత్తులో ఆయన సేవలను వినియోగించుకుంటామన్నారు. చేసే ప్రతి ఉద్యోగికివృత్తి పట్ల అంకితభావం, చిత్తశుద్ధి ఉండాలన్నారు. అందులో భాగంగానే తన పనిలో సంతోషాన్ని వెతుక్కుంటూ విధులను నిర్వహించామన్నారు. ఏ వృత్తి లోనైనా సానుకూల దృక్పథం విజయానికి సోపానమని, మాట పడకూడదన్న తపనే తమ విజయానికి కారణమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, డిఎల్పిఓ వెంకట రమణ, ఎంపిడిఓలు ప్రమీల రాణి, కె.సురేష్ బాబు, ఎంఈఓ మించల శంకరయ్య, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, బంధువులు స్నేహితులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఆశీర్వదించింది... కుప్పానికి కృష్ణమ్మ వచ్చింది

**రాయలసీమకు నీళ్లు తెచ్చేందుకు సంకల్పం తీసుకున్న ఏకైక నాయకుడు ఎన్టీఆర్**

**రాయలసీమను రతనాల సీమ చేస్తాను**

**వైసీపీ ఓ విషవృక్షం.. రాష్ట్రంలో అభివృద్ధిని అడ్డుకుంటోంది**

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు**

**పంచెకట్టుకుని సంప్రదాయ పద్ధతిలో కృష్ణమ్మకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జలహారతి**

**జలహారతిలో పాల్గొన్న మంత్రి నిమ్మల, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కుప్పం స్థానిక టీడీపీ నేతలు**



**కుప్పం, మేజర్‌న్యూస్:** రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు నాడు ఎన్టీఆర్ వివిధ ప్రాజెక్టులకు శ్రీకారం చుడితే.. ఆయనకలను చంద్రబాబు సాకారం చేస్తున్నారు. సీమ పల్లెల్లోకి నీళ్లు పారించారు. సీమకు పూర్తి స్థాయిలో కృష్ణా జలాలు అనేవి ఇన్నేళ్లూ కల.. కానీ ఇప్పుడు అది నిజం. ఈ కలను చంద్రబాబు నిజం చేశారు.కుప్పం పరమసముద్రంచెరువు వద్ద హంద్రీ నీవా సుజల స్రవంతి కుప్పం ఉపకాలువ వద్ద కృష్ణ జలాలకు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు జలహారతి ఇచ్చారు. అనంతరం పరమసముద్రంలో బహిరంగ సభలో కుప్పం ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ కుప్పానికి రెండేళ్ల ముందుగానే కృష్ణా పుష్కరాలు వచ్చాయి.కుప్పం ప్రజల ఆనందాన్ని చూస్తే తృప్తి కలుగుతోంది.నా జీవితంలో ఇది పవిత్రమైన రోజు.. మీ ఇంటి బిడ్డగా కుప్పం ప్రజలు నన్ను ఆదరించారు.కృష్ణమ్మను కుప్పానికి తెచ్చాను.. నా ఆనందం మాటల్లో చెప్పలేను.. నా సంకల్పం నిజమైంది. 738 కిలోమీటర్ల నుంచి కుప్పం పరమసముద్రానికి కృష్ణా జలాలు తెచ్చాం.ఏడు వందల మీటర్లు ఎత్తుకు నీళ్లు తెచ్చాం. ధవళేశ్వరం, ప్రకాశం బ్యారేజీల నిర్మాణంతో గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల పరిస్థితి మారింది. అందుకే శతాబ్దాలు గడిచినా... కాటన్ దొరను గోదావరి ప్రజలు ఇంకా మరువలేదు. అలాగే రాయలసీమకు నీళ్లు తెచ్చేందుకు సంకల్పం తీసుకున్న ఏకైక నాయకుడు ఎన్టీఆర్. పశువులను కాపాడుకోవడానికి రైళ్లల్లో నీళ్లు తెప్పించాల్సిన దారుణమైన కరవు రాయలసీమలో ఉండేది.. అప్పుడే చాలా బాధపడ్డాను ఈ పరిస్థితి మార్చాలనుకున్నా. 1999లో హంద్రీ-నీవాకు శంకుస్థాపన చేశాను.శ్రీశైలం మల్లన్న దగ్గరున్న జలాలను కుప్పం మల్లన్న వద్దకు చేర్చాం. గంగమ్మ ఆశీర్వదించింది... కుప్పానికి కృష్ణమ్మ వచ్చింది. కుప్పం ప్రజల ఆనందంలో పాలుపంచుకునేందుకు సెక్యూర్టీని కూడా పక్కన పెట్టి పరమసముద్రం చెరువులో బోటులో పర్యటించాను. రాయలసీమను రాళ్ల సీమ కానివ్వను రతనాల సీమ చేస్తాను.2014-19 మధ్య కాలంలో రాయలసీమ ప్రాజెక్టుల కోసం రూ.12,500కోట్లు ఖర్చు పెట్టాం. 2019-24 మధ్య కాలంలో సీమ ప్రాజెక్టుల కోసం రూ. 2000 కోట్లు కూడా ఖర్చు పెట్టలేదు. బహిరంగ సభలో 2014-19 మధ్య అసెంబ్లీలో సాగునీటి రంగంపై జరిగిన చర్చ వీడియోను ప్రదర్శించిన సీఎం చంద్రబాబు.

**కుప్పంలోని అన్ని చెరువులను నింపుతున్నాం...** ప్రభుత్వం తీసుకున్న చర్యలతో పరమసముద్రం చెరువు నిజమైన సముద్రంలా కన్పిస్తోంది.రాయలసీమకు నీళ్లిద్దామని నేను ప్రయత్నిస్తే... అసెంబ్లీలో నాడు అడ్డం పడ్డారు. ఇప్పుడు తిరిగి అధికారంలోకి రాగానే నాడు ఆగిన పనులను తిరిగి ప్రారంభించాం.. నీళ్లిచ్చాం. నీటి విలువ తెలిసిన పార్టీ ఎన్డీఏ.అసెంబ్లీలో సమస్యలపై చర్చించాలి.. సమస్యలు పరిష్కరించాలి.. కానీ వాళ్లు అసెంబ్లీని హేళనకు, తిట్లకే పరిమితం చేశారు. సీమలో ఒకప్పుడు ముఠా రాజకీయాలు ఉండేవి.. ఫ్యాక్షన్ లేకుండా చేసిన పార్టీ టీడీపీ. రాయలసీమలో పది రిజర్వాయర్లను నీటితో నింపాం.. అక్కడ జలకళ సంతరించుకుంది. సరిగ్గా వచ్చే ఏడాదిలో చిత్తూరుకు కూడా నీరు ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంది. కార్యాచరణ చేపట్టాం. ఈ ఏడాది ఎగువ రాష్ట్రాల్లో ఎక్కువగా వర్షం పడింది.. మనం ఒడిసి పట్టుకున్నాం. రిజర్వాయర్లన్నీ 80శాతం నిండుగా ఉన్నాయి. హంద్రీనీవా ద్వారా 6లక్షల ఎకరాలకు నీరందించగలం.

**45ఏళ్ల రాజకీయ జీవితంలో నిరంతరం నీటి నిర్వహణపై దృష్టి పెట్టాను...** నీరు-మీరు, నీరు-చెట్టు, చెక్ డ్యాములు, సాగు నీటి సంఘాలు, వాటర్ షెడ్లు అంటూ నీటి నిర్వహణ కోసం ప్రయత్నించాను. పరుగెత్తే నీటిని నడిపించాలి. నడిచే నీటిని నిలపాలనే సూత్రంతో పని చేశాను. పాలేర్‌ను అభివృద్ధి చేస్తాం. కుప్పం సహా సీమలోని ప్రతి చెరువునూ నింపుతాం. చెరువులను నింపితే... వర్షాభావ పరిస్థితులు వచ్చినా.. తట్టుకోగలం. కుప్పానికి నీరు చేరడంతో రైతుల్లో ఆనందం వచ్చింది.. కష్టాలు తీరతాయని రైతులు చెబుతున్నారు.

**కుప్పం నుంచి నన్ను 8సార్లు గెలిపించారు...** పార్టీ స్థాపించినప్పటి నుంచి టీడీపీనే కుప్పం ప్రజలు గెలిపించారు.. మీ రుణం తీర్చుకుంటాను. కుప్పంలో నూటికి 80 శాతం ఓట్లు తెలుగుదేశానివే. ప్రశాంతంగా ఉండే కుప్పంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించారు. కుప్పంలో రప్పారప్పా రాజకీయం చేయాలనున్నారు. కానీ పులివెందుల, ఒంటిమిట్టలో రప్పారప్పా రాజకీయం అంటే ఏమిటో అక్కడి ప్రజలు చూపించారు.

**వైసీపీ.. ఓ విషవృక్షం... రాష్ట్రంలో అభివృద్ధిని అడ్డుకుంటోంది...** ప్రతిపక్షంగా చెప్పుకుంటున్న వైసీపీ.. ఓ విషవృక్షం. రాష్ట్రంలో అభివృద్ధిని అడ్డుకుంటోంది. అభివృద్ధి యజ్ఞం చేపడుతోంటే... రాక్షసుల్లా వైసీపీ నేతలు అడ్డుపడుతున్నారు. 2024 ఎన్నికల్లో సీమలో వైసీపీని 7 సీట్లకే పరిమితం చేశారు. అయినా వాళ్లు మారలేదు. సీమ అభివృద్ధికి బ్లూప్రింట్ ఉంది.. అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం. ఇరిగేషన్, హర్టీకల్చర్, అగ్రికల్చర్, పారిశ్రామిక రంగాల్లో సీమను అభివృద్ధి చేస్తాం.

**కుప్పం నుంచి కూడా 50 మంది టీచర్లు ఎంపికయ్యారు సంతోషంగా ఉంది...** ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నాం. మెగా డీఎస్సీ ద్వారా టీచర్లను రిక్రూట్ చేస్తున్నాం. కుప్పం నుంచి కూడా 50 మంది టీచర్లు ఎంపికయ్యారు. కుప్పం నియోజకవర్గానికి ఒకప్పుడు టీచర్లే వచ్చే వారు కారు.. ట్రాన్స్‌ఫర్లు చేయించుకుని వెళ్లిపోయేవారు. కానీ ఇప్పుడు కుప్పం యువతీ, యువకులే టీచర్లయ్యారు. స్త్రీశక్తి వల్ల ఆటో డ్రైవర్లకు ఎలాంటి నష్టం రాదు. ఆటో డ్రైవర్ల సంక్షేమం గురించి ఆలోచన చేస్తున్నాం. ఆటో డ్రైవర్లకు మేనిఫెస్టోలో చెప్పిన అంశాలను అమలు చేస్తాం.. వారిని ఆదుకుంటాం. ఇది అందరి ప్రభుత్వం... ఎవ్వరికీ ఇబ్బంది రాకుండా చూస్తాం.

**కుప్పంలో 12 పరిశ్రమలు వచ్చాయి...**



రూ.3,908 కోట్లు పెట్టుబడులు, 15600 మందికి ఉద్యోగాలు, 26581 మందికి పరోక్ష ఉపాధి లభిస్తుంది. ఐ-ఫోన్ ఛాసెస్ ఉత్పత్తి చేసేలా హిందాల్కో సంస్థ యూనిట్టును ప్రారంభించబోతోంది. కుప్పాన్ని ఇతర రాష్ట్రాలకు కనెక్ట్ చేస్తూ పెద్ద ఎత్తున రహదారులు నిర్మాణం జరుగుతోంది. ప్రపంచంలో ఉన్న టెక్నాలజీనంతా కుప్పానికి తెస్తాను.

## గుడిమల్లం పరశురామేశ్వర స్వామి సేవలో ప్రముఖులు

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కలెక్టరు వెంకటేశ్వరరావు స్నేహితుడు శనివారం పరశరామేశ్వరస్వామి దర్శనానికి విచ్చేశారు. వారికి ఆలయ మర్యాదలతో ఆలయ చైర్మన్ బత్తల గిరి నాయుడు, కార్య నిర్వహణ అధికారి స్వాగత ఏర్పాటు చేసి స్వామి అమ్మవారి దర్శనాలు చేయించి, వేద పండితులేచే ఆశీర్వచనం ప్రసాదాలు అందజేశారు.



# అక్కడ ఏం జరుగుతోంది..!

**భావి భారతానికి కార్పొరేట్ గొడ్డలి పెట్టు**

**ప్రైవేటు పాఠశాలల్లో మానసిక వికలాంగులవుతున్న విద్యార్థులు**

**ఒత్తిడితో మానసిక రోగులుగా మారుతున్న భావి భారతం**

**మార్కులు, ర్యాంకుల పేరుతో విద్యార్థులకు నరకం చూపిస్తున్న యాజమాన్యాలు**

**తల్లిదండ్రుల ఆశలను ఆసరాగా విద్యార్థుల జీవితాలతో చెలగాటం**

**పదుల సంఖ్యలో మానసికరోగులవుతున్న విద్యార్థులు**

**పేరొందిన ప్రైవేటు పాఠశాలల్లో ఇదే పరిస్థితి అంటున్న మేధావి వర్గాలు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

### ఆశలను ఆసరగా చేసుకుని వ్యాపారమా...!

జిల్లాలో సుమారు 689 ప్రైవేటు కళాశాలు ఉండగా అందులో సుమారు 350 ప్రైవేటు కళాశాలల్లో విద్యార్థుల పరిస్థితి దయనీయంగా మారింది. తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి మీ విద్యార్థులకు స్టేట్ ర్యాంకర్లను చేస్తామంటూ మాయమాటులు చెప్పి వారి ఆశలు ఆసరగా చేసుకుని కోట్లలో వ్యాపారం చేసుకుంటూ విద్యార్థుల జీవితాలతో అడుకుంటు న్నారు. ఎంతో మంది ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులు తల్లిదండ్రుల ఆప్యాయతకు దూరమవుతున్నారు. దీంతో శరీరక రుగ్మతలకు గురైవడంతో పాటు మానసిక ఒత్తిడి గురై మానసిక రోగులుగా మారుతూ తల్లిదండ్రుల గుండెకోతకు గురువుతున్నారు. తిరుపతి నగరంలో పేరొందిన ఓ ప్రైవేటు పాఠశాలలో పీలేరుకు చెందిన ఓ విద్యార్థిని ఈ ఏడాది జూన్లో 3వ తరగతిలో చేర్పించారు. ఆ పాఠశాలలోనే హాస్టల్లో చేర్పించి ఫీజలు లక్షలలో చెల్లుంచుకున్నారు. ఆ విద్యార్థి సెల్ఫో న్కు అడిక్ట్ కావడంతో హాస్టల్లో చేర్పించినట్లు తల్లిదండ్రులు పాఠశాల యాజయాన్యానికి చెప్పారు. ఆ విద్యార్థిని చదవమని పెద్ద ఎత్తున పాఠశాల యాజమాన్యం టార్చర్ పెట్టడంతో ఆహారం సైతం సరిగా తీసుకోక పోడంతో తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం సమాచారం ఇచ్చారు. దీంతో హుటా హుటీన తల్లిదండ్రులు పాఠశాల వసతిగృహానికి చేరుకోని ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి మానసికంగా ఒత్తిడికి గురైందని వైద్య సేవలు నెలల పాటు అందించాలని సూచించడం దారుణం.

**తల్లిదండ్రులు స్పందించాలి...** కనీసం ఊహతెలియని స్థితిలో తల్లిదండ్రులు వారికి అడ్డుగా ఉన్నారనో... ర్యాంకు సాధించాలనో ప్రైవేటు యాజమాన్యాల ఊకదంపుడు ప్రచారాలకు ఆకర్షితులై ప్రైవేటు విద్యా సంస్థలలో చేర్పించడందారు ఇం. తల్లిదండ్రుల ప్రేమకు నోచుకోక.. ప్రైవేటు యాజ మాన్యాల టార్చర్ భరించలేక మానసిక రోగులవుతున్నారు. ఇది భావిభారతానికి ప్రమాదకరం. తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు ఆలోచించాలి.

తిరుపతి జిల్లాలో ప్రైవేటు విద్యాసంస్థలు-689
ప్రైవేటు, కార్పొరేట్ వసతి గృహాలు - 453
వసతి గృహాలలో ఉన్న విద్యార్థులు - 53,201
ప్రైవేటు కళాశాలలు 109
"ప్రైవేటు కళాశాలల వసతి గృహాలు -79
కళాశాల వసతిగృహాలలో ఉన్న విద్యార్థులు-37,202)

**మానసికంగా చంపేస్తున్నారు...** పసికందుల జీవితాలతో తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు ఆడుకుటున్నాయి. ఇది చాలా ప్రమాదకరం, పాఠశాల యాజమాన్యాలు వ్యాపారంలో భాగంగా పిల్లల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి వారిని స్కూల్తో పాటు వారు నిర్వహిస్తున్న వసతి గృహాలలో చేర్పించుకుని నరకం చూపిస్తున్నారు. దీంతో రోగనిరోధకశక్తి తక్కువగా ఉన్న విద్యార్థులు మానసింకగా కుంగిపోతున్నారు. ఈ విషయంపై ప్రభుత్వాధికారులు దృష్టి సారించాల్సి ఉంది. లేదంటే పరిస్థితి దారుణంగా తయారవుతుంది.

## కులమతాలకు అతీతంగా వేనాడు దర్గా గందోత్సవం

**గ్రామస్తుల ఆధ్వర్యంలో వైభవంగా గందోత్సవం**

**గందోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ**

**తడ, మేజర్‌న్యూస్:** మండలంలోని యానాడులో హాజరత్ షేక్‌దావూద్ షావలిల్లాహ్ దర్గా కులమతా



లకు అతీతంగా విరజిల్లుతోంది. ఇక్కడ 144 అడుగుల పొడవైన బాబా సమాధి ఆసియా ఖండంలోని అత్యంత పొడవైనదిగా గుర్తింపు పొందింది హిందూ ముస్లిం ఐక్యతకు వేదికగా వేనాడు దర్గా నిలుస్తుంది ప్రతి ఏటా ఇరుగుపొరుగు రాష్ట్రాల నుంచి నిత్యం భక్తులు దర్శించుకుంటారు అంతే కాకుండా ప్రతి అమావాస్య రోజున సుదూర ప్రాంతాల నుండి దర్గాకు విచ్చేసి నిద్ర చేసి వెళుతుంటారు ఇక్కడ నిద్రచేస్తే కోరిన కోర్కెలు తీరుతాయన్నది భక్తుల నమ్మకం గతంలో ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ గందోత్సవాలను వైభవంగా జరిపించేవారు. వేనాడు గ్రామప్రజలు కూడా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. అయితే ఇప్పుడు హిందువులైన వేనాడు గ్రామ ప్రజలు హిందూ ముస్లిం ఐక్యతకు దర్గా ప్రత్యేక నిర్వహిస్తూ భక్తులకు ఎలాంటి అవాంఛనీ సంఘటనలు జరగకుండా గ్రంధోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. నేడు గందోత్సవం సందర్భంగా గ్రామ వీధుల్లో ఊరేగిన అనంతరం గంధంతో పాటు మహిళలు సారెను దర్గాకు తీసుకురావడం ఆనవాయితీగా జరుగుతుంది. ఈ గంధోత్సవానికి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ విచ్చేశారు. టిడిపి నాయకులు లాయర్ సుదర్శన్ రావు ఘనంగా సత్కరించారు అనంతరం దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో వేనాడు గ్రామ ప్రజలు ముస్లిం సోదరులు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కూటమి ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం

- 32 వ డివిజన్ టిడిపి ప్రెసిడెంట్ హేమావతి...



**చిత్తూరుబ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అలాగే రాష్ట్ర ప్రజలకు ఓ మహోన్నత విజన్ ద్వారా సీఎం చంద్రబాబు నాయుడు చేస్తు న్న సంక్షేమ కార్యక్రమాలలో ఆయనకు అంటూ ఓ ముద్ర వేసుకున్నారని ఆయన అడుగుజాడల్లో నిరంతరం నడుస్తున్న చిత్తూరు అభివృద్ధి కర్త చిత్తూరు శాసనసభ్యులు గురజల జగన్మోహన్ వెన్నంటి ఉండి సహాయ సకరాలందిస్తానని 32 వ డివిజన్ టిడిపి అధ్యక్షురాలు హేమావతి పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉన్నత నాయకత్వం పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా రేషన్ లబ్ధిదారులకు అందిస్తున్న స్మార్ట్ కార్డు లను ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఆదేశాల మేరకు 32 వ డివిజన్ నందు చౌక దుకాణం ద్వారా లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఓ మహోన్నత విజయం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అమలు పరుస్తున్న సంక్షేమ పథకాల అమలులో తనకంటూ ఓ స్థానాన్ని కైవసం చేసుకుని రాష్ట్ర ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ సెక్రటరీ యోగేశ్వర్, వీఆర్వో కిషోర్, వెల్ఫేర్ సెక్రటరీ రాజశేఖర్, ప్లానింగ్ సెక్రటరీ హారిక, మహిళ పోలీస్ కల్పన, చౌక దుకాణ డీలర్ లత సోము, నాయకులు త్రిలోక్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా ఆర్టీఐ సెల్ అధ్యక్షులుగా పామంజి జేడీ రాజు నియామకం



**తడ, మేజర్ న్యూస్:** మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆర్టీఐ సెల్ అధ్యక్షులుగా పామంజి జేడీ రాజును వైసిపి అధిష్టానం నియమించి నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. తడ మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం కోసం అధిష్టానం ఆయనను ఆర్టిఐ వింగ్ అధ్యక్షులుగా నియమించింది. తడ మండల వైయస్సార్సీపి పార్టీ ఆర్టిఐ వింగ్ అధ్యక్షులుగా నియమించడంతో మండలంలోని పలువురు వైసిపి నాయకులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.తనపై నమ్మకంతో అధిష్టానం అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకుండా నెరవేరుస్తానని పామంజి జేడీరాజు తెలిపారు. అదేవిధంగా తడ మండల వైయస్సార్సీపిపార్టీలో ఆర్టిఐ వింగ్ అధ్యక్షులుగా తనను నియమించిన పార్టీ అధిష్టానానికి, సూళ్లూరుపేట నియోజకవర్గ నియోజకవర్గ ఇంచార్జ్ ,మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కి పామంజి జేడీరాజు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మండపం వద్ద అన్నదానం ప్రారంభించిన డీఎస్పీ



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట జి.ఎం స్టేట్ లో శ్రీ అభయ వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంలో చేపట్టిన అభయ వినాయక అసోసియేషన్, కమిటీ సభ్యులు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి డీఎస్పీకి ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో వన్నె కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చిన్నారెడ్డి, కొరియర్ రవి,కన్నా రెడ్డి,ఇండియన్ బ్యాంక్ మేనేజర్ సుమంత్, శ్రీ అభయ వినాయక అసోసియేషన్ సభ్యులు లక్ష్మణ్,జూలియన్ రాజు,సుమన్, పవన్,కళ్యాణ్ ప్రభు,ధనుంజయ, వినోద్, నితిన్, దినేష్,సుబ్బు,హేమాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక లడ్డూ వేలం



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** మండలంలోని రొంపిచెర్ల గ్రామ పంచాయతీ, వారణాసివారి పల్లె లో వినాయక స్వామి లడ్డూ వేలం పాటలో రూ.1,21,116 లు పలికింది. వినాయక స్వామి విగ్రహం నిర్వాహకులు 13 కిలోల లడ్డూను వినాయక స్వామి విగ్రహం ఎదుట ఉంచి పూజలు చేశారు. ఆ లడ్డూను శనివారం వేలం వేశారు. ఈ వేలంలో వారణాసివారి పల్లెకు చెందిన కార్తీక్ నాయినివారు, రాజా నాయినివారు, పెద్ద రెడ్డెప్ప నాయినివారు, గోళ్ళ సురేష్ నాయిని వారు, సుబ్రమణ్యం, చందు, అజయ్ కుమార్ అందరూ కలిసి రూ.1,21,116లకు దక్కించుకున్నారు. అనంతరం లడ్డూను కమిటీ సభ్యులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో వారణాసి వారి పల్లి యువత, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి



**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** తిరుపతి– మదనపల్లి జాతీయ రహదారిలో రొంపిచెర్ల క్రాస్ వద్ద కారు ఢీకొని ఒకరు మృతిచెందారు. వివరాలు ఇలా ఉన్నాయి... మండలంలోని బొమ్మయ్యగారి పల్లి గ్రామపంచాయతీ, చల్లావారి పల్లి పల్లికి చెందిన జయచంద్ర (37) రాయి కొట్టే కూలి పనికి వెళ్ళేవారు. శనివారం కూలి పని ముగించుకొని తిరుగు ప్రయాణంలో హైవే దాటుతుండగా పీలేరు నుంచి తిరుపతికి వెళ్లే కారు వేగంగా ఢీకొంది. దీంతో జయచంద్ర అక్కడికక్కడే మృతి చెందాడు. కూలి పనికి వెళ్ళి ఇంటికి తిరిగి వెళుతూ తిరిగి రాని లోకాలకు వెళ్ళావా అంటూ కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ యజమాని మృతితో కుటుంబం ఒక్కసారిగా రోడ్డున పడింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## వృద్ధునికి విద్యుదాఘాతం.. పరిస్థితి విషమం

**పుంగనూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చిన్న అలసాపురం గ్రామంఎగువ రెడ్డి చెరువు సమీపంలో ఆవులను మేపుతున్న మునివెంకట రెడ్డి, కుమారుడు నారాయణరెడ్డి (69 ) శనివారం విద్యుత్ ఘాతానికి గురయ్యాడు. గమనించిన స్థానికులు 108 సిబ్బందికి సమాచారం అందించారు. 108 సిబ్బంది పైలెట్ ఈశ్వర్, ఈ . ఎం.టి,సుధాకర్ నారాయణరెడ్డిని ఏరియా ఆసుపత్రికి తరలించారు. నారాయణరెడ్డి పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సలహా మేరకు మెరుగైన వేద్యం కోసం బెంగళూరులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఘటనపైపూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# స్మార్ట్ రేషన్ కార్డులు చారిత్రాత్మక నిర్ణయం : ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడం చారిత్రాత్మక నిర్ణయమని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. శనివారం నగరపాలక పరిధిలో ఇరువారం, జానకారపల్లి చౌక దుకాణాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను మేయర్ ఎస్ అముదతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో అవినీతి లేని పాలన అందించే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లబ్ధిదారులకు క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. గత వైకాపా ప్రభుత్వంలో రేషన్ పంపిణీలో కౌంటర్ అనేక అక్రమాలు జరిగాయని, కూటమి ప్రభుత్వంలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం నిత్యవసర సరుకులు అందించి అందేలా ఈ స్మార్ట్ కార్డులు ఉపయోగపడతాయన్నారు. స్మార్ట్ కార్డుల పంపిణీపై లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.



పలువురు మహిళలకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేసి నిత్యవసర సరుకులు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ అశోక్, తహసిల్దార్ కులశేఖర్, వెంకటేష్ యాదవ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాని ఆధ్వర్యంలో "స్త్రీ శక్తి విజయోత్సవ సభ"

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** గత వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతిపాలై అప్పుల ఊబిలో కూరుకుపోయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ పథకాలన్నింటిని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నారు. అందులో ముఖ్యంగా స్త్రీ శక్తి పథకం విజయవంతంగా అమలు చేయడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అందుకు నిదర్శనమే పులివర్తి నాని స్త్రీ శక్తి విజయోత్సవ సభ నిర్వహణకు పిలుపునివ్వడంతో వందల సంఖ్యలో కాదు వేల సంఖ్యలో స్వచ్ఛందంగా హాజరవడంతో ఈ పథకం ఎంత విజయవంతమైందో చెప్పడానికి ఇది నిదర్శనం. కూటమి ప్రభుత్వానికి మహిళాలోకం ఈ విధంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో అధినాయకుడు, వారి నాయకులు కుటుంబ పాలనలు కొనసాగించి రాష్ట్ర ఖజానాను దోచుకొని... దాచుకున్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు. చంద్రబాబు నాయుడు రాష్ట్ర భవిష్యత్తు ప్రణాళికను మన ముందు తరాల వారిని గుర్తించి పాలన కొనసాగిస్తారు. డీఎస్పీ. చంద్రబాబునాయుడు పాలనలో భవిష్యత్తు ప్రణాళికతో పాలన ఉంటుంది. స్త్రీ శక్తి పథకం ద్వారా ప్రతి మహిళకు చేదోడు వాదోడు అవుతుంది. గత వైసిపి పాలకుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నాకు, నా కుటుంబానికి చాలా ద్రోహం చేశారు . మా కుటుంబాన్ని లేకుండా చేద్దామనుకున్నాడు. దేవుడు దయ మీ ఆశీస్సులతో ... ధైర్యంతోనే బ్రతికి బయటపడ్డాం అని పులివర్తి సుధా రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి మహిళకు నేను తోడుగా ఉంటా. నియోజకవర్గ ప్రజలందరూ వైసిపి నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మకండి. నియోజకవర్గాన్ని చిన్నాభిన్నం జరుగుతుందని పుకార్లను నమ్మకండి. మీరు నాతో తోడుగా ఉన్నంతవరకు నేను న్యాయ పోరాటానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటానని సిద్దారెడ్డి గారు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చంద్రగిరిని అన్యాయాలకు, అక్రమాలకు అడ్డాగా తయారు చేశారు. ఒకటిన్నర సంవత్సర కాలంలో మీ అందరికీ అందుబాటులో ఉండి అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్న.... ఆదర అభిమానాలు అన్ని మా కుటుంబంపై ఉన్నాయి . అందుకు ఈ సభకు వచ్చిన మహిళా లోకమే నిదర్శనం . చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహాయం సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తాం. ఈ కార్యక్రమాన్ని ఇంతటి ఘనవిజయం చేసిన వ్యక్తి ఒక్కరికి నా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను.








## కలవకూరు లో పౌర హక్కుల దినోత్సవం



**పెళ్లకూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని కలవకూరు గ్రామం నందు పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని తహసీల్దార్ సి హెచ్ హరికృష్ణ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమానత్వం, సమసమాజం స్థాపనకై రాజ్యాంగంలో పొందు పరిచిన వివిధ చట్టాలను ఉటంకిస్తూ రాజ్యాంగంలో పౌరహక్కులకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిందన్నారు. ప్రజలు పౌర హక్కులపై అవగాహన కలిగి ఉన్నప్పుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు. కుల వివక్ష లేకుండా గ్రామంలో సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలని తెలిపారు.ఇంత మంచి కార్యక్రమం ప్రజలను ఇబ్బంది పెడుతూ రాత్రి సమయంలో పెట్టడం విశేషంగా మారింది.ఈ కార్యక్రమంలో గ్రామ రెవిన్యూ అధికారి వంశీ తదితరులు ఉన్నారు.

## ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్న చికెన్ షాప్ యజమానులు

**పుంగనూరు మేజర్‌న్యూస్:** పట్టణం లో చికెన్ షాప్ యజమానులు ప్రజలనునిలువు దోపిడీ చేస్తున్నారని పట్టణ పరిసర ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .మన చుట్టు పక్కల ప్రాంతాల లో 150 నుండి 160 రూపాయలకు కిలో చికెన్ అమ్ముతున్నారని, కానీ మన పుంగనూరు పట్టణంలో చికెన్ వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి 200 నుండి 220 రూపాయలు కిలో చికెన్ అమ్ముతున్నారని వారు వాపోయారు .కావున అధికారులువెంటనే విచారించి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.

## పంటలకు ఎరువులు వాడే ముందు భూసార పరీక్షలు చేసుకోవాలి



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** పంటలకు ఎరువులు వాడే ముందు రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు నిర్వహించుకునేల చూడాలని సత్యవేడు వ్యవసాయ శాఖ ఏడి సుబ్రహ్మణ్యం కోరారు.శనివారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో తిరుపతి డిఆర్సి ఆధ్వర్యంలో ఖరీఫ్ పంట సాగు,ఏపీఏ ఐఎంఎస్ యాప్పై వ్యవసాయ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పంట సాగులో ఎరువులను సరైన మోతాదులో ఉపయోగించాలన్నారు. తద్వారా నేల సారం పెరగడంతో పాటు ఖర్చులు తగ్గి పంట దిగుబ డులు అధికమవుతుందన్నారు.పైగా పంటలకు అవసరమైన పోషకా లను సమతుల్యంగా అందించడం ద్వారా పెరిగే అవకాశం ఉంద న్నారు. ఎరువులను నేలలో కలిసేలా వేయడం, నీటిపారుదల వ్యవస్థకు అనుగుణంగా ఎరువులు ఇవ్వడం ముఖ్యమని తిరుపతి వ్యవసాయ శాఖ ఏవో గోల శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏవోలు మురళి, గౌరీ, సంజీవరెడ్డి, చిట్టిబాబు,సత్యవేడు,వరదయ్యపాలెం,నాగలాపురం పిచ్చాటూరు మండలాల సచివాలయ వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల నిర్ణయం సృజనాత్మకం

**- 37వ డివిజన్ ఇంచార్జ్ షణ్ముగం**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** స్మార్ట్ రేషన్ కార్డుల నిర్ణయం సృజనాత్మకమని 37వ డివిజన్ భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ షణ్ముగం అన్నారు. కూటమి ప్రభుత్వ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పర్యవేక్షణలో చిత్తూరు నగరం 37వ డివిజన్ భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ షణ్ముగం శనివారం ఉదయం రేషన్ షాపుల వద్ద ప్రజలకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ మాజీ డిప్యూటీ మేయర్ సుబ్రమణ్యం, టీడీపీ నాయకులు బాలభాస్కర్, బాలాజీ శ్యామల పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జన సురక్ష పథకంపై అవగాహన



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని యార్లపూడి గ్రామంలో శనివారం పల్లాం ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో రైతులు, మహిల్లకు ప్రధానమంత్రి జన సురక్ష పథకం ఈకేవైసీ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శివమనంది రెడ్డి, యార్లపూడి సర్పంచ్ రఘు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ బత్తేమ్మ మొదలైన బ్యాంక్ సిబ్బంది, రైతులు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ రైతులు పాసుబుక్ లతో సంబంధించిన ఈ కేవైసీ బ్యాంకుల్లో తప్పక చేసుకోవాలని తెలిపారు. అలాగే ప్రతి ప్రధానమంత్రి సురక్ష యోజన బీమా పథకం చేసుకోవాలని ఇది ఒక ప్రమాద బీమా అని ఈ భీమా మీ కుటుంబానికి రక్షణ కల్పిస్తుందని తెలిపారు దీని వయోపరిమితి 18 నుంచి 70 ఏళ్ళు ఉంటుందని కావున ప్రతి ఒక్కరు ఈ పథకం ఉప యోగించుకోవాలని తెలిపారు.

## నేడు తుమ్మలగుంటలో వినాయక నిమజ్జనం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** రూరల్ మండలం పరిధిలోని తుమ్మలగుంట గ్రామంలో పర్యావరణ రహితంగా మట్టితో తయారు చేసిన తుంబరు వినాయకుని ఈరోజు ప్రతిమకు నిమజ్జనం నిర్వహించనున్నట్టు బాల వినాయక కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతి ఏటా మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబీకులచే రకరకాల కళాకృతులతో వినాయకుని ప్రతిమలను తయారు చేయడం, వినాయకచవితి రోజు నుంచి 5 రోజులు, 9 రోజులు, 11 రోజులు పాటు ప్రత్యేకంగా పూజలు, అన్నదానాలు నిర్వహించిన తరువాత నిమజ్జనం చేయడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా ఈ ఏడాది ఏర్పాటు చేసిన తుంబుర వినాయకునికి 5 రోజుల పాటు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆదివారం మధ్యాహ్నం 12గంటలకు అన్నదానం, సాయంత్రం 3గంటలకు ఊరేగింపుగా వెళ్లి నిమజ్జనం చేయనున్నారు. ఈ నిమజ్జనంకు తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గారు, వైఎస్ఆర్‌సీపీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి గారు హాజరవుతారు. కావున తుమ్మలగుంట గ్రామస్తులతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు తరలి రావాలని తెలిపారు.

## చిన్నరాజుకుప్పం వినాయకుడిని దర్శించుకున విజయ్ బాబు



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్న వేళ, స్థానికుల ఆహ్వానం మేరకు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు చిన్నరాజు కుప్పం గ్రామంలో కొలువైన శ్రీ వినాయక స్వామి దర్శనానికి విచేశారు. గణనాథుని ఆశీర్వాదం పొందిన అనంతరం, స్థానిక దళితవాడలో ఏర్పాటు చేసిన వినాయక మండపానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులతో ముచ్చటించారు. కార్యక్రమంలో నాయకులు ధనపాల్, జనార్ధన్, పోతుగుంట రమేష్, మణికంఠ, రూపేష్ తదితరులు పాల్గొని ఉత్సవ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.

## చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** చట్టాలపై ప్రతి ఒక్కరు పూర్తి అవగాహన కలిగి ఉండాలని రేణిగుంట మండల తాసిల్దార్ , చంద్రశేఖర్ రెడ్డి, ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రేణిగుంట ఎంపీడీవో ప్రభు రావు హాజరయ్యారు. శనివారం మండలంలోని కొత్ర మంగళం ఎస్సీ కాలనీలో నిర్వహించిన గ్రామ సభలో వీరు మాట్లాడుతూ గ్రామంలో ఆలయాల ప్రవేశం, అంటరానితనం నిర్మూలన, పౌష్టికాహారం, పరిసరాల పరిశుభ్రత, తాగునీరు అటువంటి వాటిపై వివక్ష నిర్మూలన వాటిపై ప్రసంగింస్తు ప్రతి ఒక్కరూ వీటన్నిటిపై అవగాహన పెంచుకోవాలని తెలియజేశారు. వీటితోపాటు ఇంటి స్థలాలు, భూ సమస్యలు, పంట పొలాలు, ఆక్రమణలను నిరోధించడంపై సామాజిక వెనకబట్టి, ఆర్థిక వెనక బాటు, నిర్మూలనపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం కావాలి



రామచంద్రపురం, మేజర్ న్యూస్: బడుగు బలహీన వర్గాల వారు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకో వాలని తాసిల్దార్ మధుసూదన్ రావు అన్నారు శనివారం నడవలూరులో హరిజనవాడలోపౌర హక్కుల దినం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు నేరుగా అధికారుల వద్దకు వచ్చి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు పోలీస్ స్టేషన్ లోనూ ఇతర కార్యాలయాల్లో ఫిర్యాదు చేసే విధానాన్ని తెలుసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీ వో చంద్రశేఖర్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్ సొరకాయల పాల్యం వార్డెన్ అంజప్ప పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేచే హాస్టల్ భవనానికి శంకుస్థాపన



**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** పలమనేరు నియోజకవర్గం కమ్మనపల్లి లోని ఆంధ్రప్రదేశ్ రెసిడెన్సీయల్ బాలికల గురుకుల పాఠశాలలో శ్రీ లక్ష్మీ ప్రసాద్ ఛారిటీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ ఆమోదంతో, రూ. 2 కోట్లతో నిర్మించనున్న బాలికల వసతి గృహ నిర్మాణానికి ఎమ్మెల్యే అమరనాథరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, స్కూల్ అభివృద్ధి కమిటీ ఆయనకు ఘనంగా స్వాగతం తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. నూతన సంస్కరణలతో సమర్థ వంతమైన విద్యా విధానం అమలు చేస్తున్నామని, పలమనేరు ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా మార్చడానికి అన్ని అనుకూలతలు ఉన్నాయని యువగళం పాదయాత్ర సందర్భంలో ఈ విషయమై ప్రస్తుత విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ తో చర్చించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ సమాజహితానికి కృషి చేయాలని, పాఠశాలలో వసతి గృహ నిర్మాణానికి ముందుకొచ్చిన ట్రస్ట్ నిర్వాహకులను ఆయన అభినందించారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థుల సౌకర్యార్థం వేసిన బోరు మోటార్ ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్ఈఐ సొసైటీ సెక్రటరీ మస్తానయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ సుమిత్ర, తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షులు కిషోర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి, సింగిల్ విండో చైర్మన్ నాగరాజుతో పాటు శ్రీ లక్ష్మీ ప్రసాద్ ఛారిటీస్ ఫౌండేషన్ నిర్వాహకులు వంశీధర్, సత్య తదితరులున్నారు.

## ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ అధికారులు తనిఖీ

**- పక్క రాష్ట్రాల బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే చర్యలు తప్పవు**



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** ఎరువుల దుకాణాల్లో ఎమ్మార్పీ ధరలకే రైతులకు యూరియా అమ్మాలని విజిలెన్స్ ఏఓ ఎన్.రామాంజనేయ రెడ్డి సూచించారు. శనివారం మధ్యాహ్నం పిచ్చాటూరు, నాగలాపురం లోని ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ ఎస్ఐ వెంకట రమణ తో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీల్లో ప్రత్యేకంగా ఎరువుల కొరత పై దృష్టి సారించారు.విజిలెన్స్ అధికారులు గోడౌన్ లో స్టాక్ తో పాటు అమ్మకాలను ను పరిశీలించి వాటిని స్టాక్ రిజిస్ట్రర్, సెల్స్ రిజిస్ట్రర్ లో పొందు పరిచారా అని సరిచూశారు.ఈ సందర్భంగా విజిలెన్స్ ఏఓ రామాంజనేయ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరత వస్తున్న నేపథ్యంలో ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. యూరియాను ఎవరైనా పక్క రాష్ట్రాలలో బ్లాక్ మార్కెట్ కు తరలించినా రైతులకు ఎమ్మార్పీ కన్నా అధిక ధరలకు అమ్మినా చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఎస్ఐ వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన దంపతులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి

**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణానికి చెందిన వినాయక పాఠశాల జ్యోతీష్వర్ సోదరుడు సతీష్,దీపిక కు ఈ మధ్య వివాహం అయిన నేపథ్యంలో ఈ నూతన దంపతలను కుప్పం పర్యటనలో భాగంగా శనివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, డాక్టర్ సురేష్ బాబులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కాకానిని కలిసిన వైకాపా నేతలు



**ఓజిలి,మేజర్ న్యూస్:** మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని సూళ్లూరుపేట వైకాపా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య లతో కలిసి మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి , కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాషా, వైకాపా నాయకులు పిండుకూరు మధు సూదన్ రెడ్డి శనివారం ఆయన నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. అనంతరం మండలంలో జరుగుతున్న విషయాలను గురించి అడిగి తెలుసుకున్నారు.

## వినాయక చవితి వేడుకల్లో కోనేటి ఆదిమూలం



**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సొంత మండలం అయిన నారాయణవనంలో నిర్వహించిన వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్నారు. ఉదయం గణనాథుని ఏర్పాటు చేసిన మండపానికి ఎమ్మెల్యే చేరుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆలయ మర్యాదలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ ఈ చవితి పర్వదినాన గణనాథుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, ఆయురారోగ్యాలు, సకల సంపదలు సిద్ధించాలని, సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. ఆ విఘ్నేశ్వరుడి దయతో అన్ని విఘ్నాలు తొలగిపోయి, ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, విజయాలు సిద్ధించాలని, గణనాధుని కరుణా కటాక్షాలతో ప్రతీ కుటుంబం సుఖ సంతోషాలతో అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆదిమూలం అభిలాషించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వైకాపా మండల కన్వీనర్‌గా సుధాకర్ నాయుడు



**వాకాడు మేజర్‌న్యూస్:** వాకాడు వైకాపా మండల కన్వీనర్‌గా ఏనుగు సుధాకర్ నాయుడు ను వైయస్సార్సీపి అధిష్టానం నియమించింది. శనివారం నూతనంగా వైకాపా మండల కన్వీనర్ గా ఎన్నికైన సుధాకర్ నాయుడు మాట్లాడుతూ అధిష్టానం ఆదేశాల మేరకు వాకాడు మండల వైఎస్ఆర్సిపి కార్యవర్గమును నియమించిందన్నారు, మండలంలోని వైకాపా సర్పంచులు, ఎంపిటీసీలు, వైకాపా సీనియర్ నాయకులతో 27 మందిని కార్యవర్గము తో మండల వివిధ శాఖలను నియమించిందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సుధాకర్ నాయుడు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు మండలంలోని వైకాపా బలోపేతానికి కృషి చేస్తానన్నారు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హయంలో కూడా తాను వాకాడు కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా 10 సంవత్సరాలు పనిచేశానన్నారు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తామన్నారు.

## రాష్ట్ర వైసీపీ మహిళా అధ్యక్షురాలుని కలిసిన రాధిక



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వైసీపీ మహిళా అధ్యక్షు రాలు, శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణిని గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసిపి మహిళా అధ్యక్షురాలు రాధిక కలిశారు. నెల్లూరులోని సాయిరాం నగర్‌లో జోన్-4 మహిళా నాయకుల సమావేశం జరిగింది. సమావేశంలో రాధిక కలిసి గంగాధర నెల్లూరులో వైసీపీ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు.

## హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన

**యాదమరి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ సంస్థ, కోర్ చిత్తూరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యా జూనియర్ కాలేజ్ లో ఐఈసి కంపెనీ ఆన్‌హెచ్ఐ ఈసి క్యాంపెనింగ్/ ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగముగా హెచ్ఐవి/ ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్ఐవి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్ఐవి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు, చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్ఐవి/ఎయిడ్స్ ఏక్ట్ ఏఆర్‌టి మందులు, ఏపిఎస్ఏఎస్ ఏపీపీ టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ ,అలానే చెడు వ్యసనాలకు, డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలు చెబుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కోర్ సంస్థ ఆధ్వర్యంలో సీబీస్ క్యాంపు ద్వారా పరిసర ప్రాంతాలలో హెచ్ఐవి పరీక్షలు నిర్వహించి వారి యొక్క హెచ్ఐవి స్థితిని తెలియజేశారు. కోర్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్. సద్దాం, ప్రిన్సిపాల్ ఓ ఆర్ డబ్ల్యు ద్రాక్షాయిని, సెల్వి, కాలేజ్ బృందం పాల్గొన్నారు.

# కాణిపాకంలో మూషిక వాహనంపై ఊరేగిన వరసిద్ధుడు





**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో ఈనెల 27 వతేదిబుధవారం వినాయక చవితితో ప్రారంభమైనస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సానివారంరాత్రి మూషిక వాహనం పై శ్రీ వరసిద్ధి వి నాయక స్వామి వారు ఘనంగా ఊరేగుతూ భక్తులను అలరించారు. ఈమేరకు ఆలయ వరుస ఉభయదార్లు పగలు అయిన కాణిపాకం,



తిరువణంపల్లి, అగరంపల్లి, కాణిపాకంపట్నం, వడ్రాంపల్లి, 45. కొత్తపల్లి, చినకాంపల్లి తదితర విశ్వ కర్మ వంశస్థులు ఉభయదార్లుగా వ్యవహరించి స్వామి వారి మూలవీరట్ కు పరిమిళ సుగంధ ద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు. ప్రధాన ఆలయం తోపాటు బంగారు ధ్వజ స్థంభం, వీరాంజనేయస్వామి వారి ఆలయం ,నవగ్రల ఆలయం అర్ధ మండపం, సుభధ మండపం వంటి ప్రదేశాలలో వివి ద రకాల పరిమిళ విదేశ పుష్పాలతో, వివిధ రకాల రంగు రంగుల విద్యుత్ దీపాలంకరణ, మామిడి తోరణాలు, అరటి బొద్దెలుతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. రాత్రి వివిధ రకాల పుష్పాలతో అలం కరించిన మూషిక వాహనంపై వరసిద్ధి వినాయక స్వామి వారిని ఉంచి కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ పెంచాల కిషోర్, ఆలయ ఎఈఓలు రవీంద్ర బాబు, ఎస్వీ కృష్ణారెడ్డి, హరిమాధవరెడ్డిలతో పాటు అర్చకులు, వేదపండి తులు, అలయ ఉభయదార్లు, భక్తులు పాల్గొన్నారు.

# భక్తులకు అన్నదానం

**రైల్వే కాలనీ వినాయకుడిని దర్శించుకున్న వైవిబి రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ**

**తిరుపతి, క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని 34వ డివిజన్ రైల్వే కాలనీలో రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు గత నాలుగు రోజులు గా విశేష పూజలతో అన్నదాన కార్యక్రమాలతో భక్తులను, ప్రజలను ఆకట్టు కొంటోంది. శనివారం రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవిబి.రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ, తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షు లు సత్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారికి వినాయక చవితి వేడుకల నిర్వాహకులు సింగంశెట్టి సుబ్బరామయ్య స్వాగతంపలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించి భక్తులకు, ప్రజలకు అన్నదానం చేశారు. సింగంశెట్టి సుబ్బరామయ్య మీడియాతో మాట్లాడుతూ గత పది సంవత్సరాలకు పైగా వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రతి ఏటా ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు నవరాత్రులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామని చెప్పారు. ఆ వినాయక స్వామి ఆశీస్సులతో ప్రజలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా అన్ని శుభాలే కలగాలని కోరుకుంటున్నట్లు సుబ్బరామయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు ధనుంజయులు యాదవ్, మునిశేఖర్, సురేష్, జంగం ముని సుబ్రహ్మణ్యం, నైనార్ జగదీష్, సురేంద్ర రాజు, శేఖర్, గుండాల గోపీ నాథ్ రెడ్డి, తిరుత్తణి వేణు గోపాల్ పాల్గొన్నారు.





# శివుని సేవలో హైకోర్టు జడ్జి



**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని శనివారం హైకోర్టు న్యాయమూర్తి డాక్టర్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి విచ్చేసిన వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనా నంతరం మృత్యుంజయ మండపంలో స్వామి అమ్మ వార్ల తీర్థప్రసాదాలు, వేద పండితుల ఆశీర్వచనం అందజేశారు. ఏఈవో విద్యాసాగర్ రెడ్డి, ఏపీఆర్ఓ రవి, స్థానిక న్యాయస్థానం జడ్జిలు శ్రీనివాస్ నాయక్, బేబీ రాణి తదితరులు ఉన్నారు.


# నూతన పీఏసీ-5 భవనాన్ని పరిశీలించిన టీటీడీ చైర్మన్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో నూతనంగా నిర్మిం చిన యాత్రికుల వసతి సముదాయం-5 భవనాన్ని టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి తో కలిసి శనివారం పరిశీలించారు. భవనంలోని హాళ్లు, కళ్యాణ కట్ట, మరుగుదొడ్లు, అన్నప్రసాద వితరణ కేంద్రా లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అన్ని సదుపా యాలు కల్పించాలని ఆదేశించారు. అనంతరం చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులు అద్భుతంగా ఈ సముదాయాన్ని నిర్మించారని అభినందిం చారు. 2018లో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో బోర్డు ఆమోదం తెలిపిన ఈ ప్రాజెక్టు ద్వారా తిరుమలలో యాత్రి కుల వసతి సమస్యకు కొంత మేరఉపశమనం కలుగు తుందన్నారు. ప్రస్తుతం తిరుమలలో 45వేలమందికి మాత్ర మే వసతి సౌకర్యాలు ఉన్నాయని, కొత్తగా నిర్మించిన పీఏసీ -5లో 2,500 మంది యాత్రికులు సులభంగా వసతి పొందగలరని వివరించారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలన్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ సముదాయాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. అదనపు ఈఓ వెంకయ్యచౌదరి మాట్లాడు తూ యాత్రికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని నూతన పీఏసీ భవనంలో అనేక ఆధునిక మార్పులు చేశామన్నారు. 2,500 మందికి వసతి సౌకర్యం కల్పించినప్పటికీ, అవసం మైతే మరో 1,000మంది యాత్రికులను కూడా సర్దుబాటు చేసుకునే అవకాశం ఉందన్నారు. చంటి పిల్లల తల్లుల కోసం ప్రత్యేకంగా మిల్క్ ఫీడింగ్ గది ఏర్పాటు చేశామని చెప్పారు. ఒకేసారి 1,400 మంది అన్నప్రసాదాలు స్వీక రించే విధంగా విస్తృతమైన అన్నప్రసాదాల హాలును ఏర్పాటు చేశారు. ప్రథమచికిత్స కేంద్రం, కళ్యాణకట్ట, అన్న ప్రసాద వితరణ కేంద్రం, అన్ని అవసరమైన సదుపాయా లను ఈ భవనంలో కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీఈ సత్యనారాయణ, డిప్యూటీ ఈఓలు రాజేంద్ర, సోమన్నారాయణ, వీజీఓ సురేంద్ర పాల్గొన్నారు.






ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232



## కొబ్బరి రైతులకు శిక్షణ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, తిరుపతి వారి ఆధ్వర్యంలో కొబ్బరి రైతులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. కొబ్బరిలో సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులతో రైతుకు సాగు ఖర్చు తగ్గి మంచి దిగుబడులు, లాభాలు పొందవచ్చునని డా. శ్రీనివాసులు ప్రధాన శాస్త్రవేత్త తెలిపారు. తరువాత ఉద్యాన శాస్త్రవేత్త సుధాకర్ మాట్లాడుతు కొబ్బరిలో సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులలో భాగంగా చెట్టుకు 100గ్రాముల చొప్పున జీవన ఎరువులైన అజోస్పైరిల్లం, ఫాస్ఫోబాక్టిరియాలను, 500గ్రా చొప్పున మెగ్నీషియం సల్ఫేట్, 100గ్రా చొప్పున సూక్ష్మ పోషకమైన బోరాన్ లను వేసినట్లయితే పంట దిగుబడి, నాణ్యత పెరుగుతుందని తెలిపారు. తర్వాత కొబ్బరిలో సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులను పరిశీలించుటకు జీవ ఎరువులు, మెగ్నీషియం సల్ఫేట్ మరియు బోరాన్ ఎరువులను రైతులకు ఉచితంగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్.శ్రీనివాసులు, సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్, కెవికె శాస్త్రవేత్తలు సుధాకర్ కార్వేటినగరం మండలంలో ఉన్న ఆర్కెవిబి పేట, కె యం పురం, అన్నూరు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కోదండరాం స్వామి ఆలయంలో పూజలు

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ బౌండ్ వీధిలో వెలసిన శ్రీ హనుమతు లక్ష్మణ సీత సమేత శ్రీ కోదండరామస్వామి శనివారం ఉదయం అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జాయింట్ ఎల్‌పిఎం సబ్ డివిజన్‌కు దరఖాస్తు చేసుకోండి

**- తహశీల్దార్ నాగరాజు**

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలో రీ సర్వే జరిగిన గ్రామాల్లో జాయింట్ ఎల్ పి ఎం ల సమస్య పరిష్కారం నిమిత్తం శనివారం మండలం పరిధిలోని ఎంఎం విలాసం, కేశవ కుప్పం పంచాయతీలో గ్రామసభలు తహశీల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వే జరిగిన గ్రామాల్లో వెబ్ ల్యాండ్ 2.0 లో జాయింట్ పట్టాదారులుగా నమోదైన యాజమానుల భూముల్ని విభజన చేసేందుకు సెప్టెంబర్ 30 వరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టున్నట్లు తెలిపారు. సబ్ డివిజన్ విభజన కోసం రూ.50 రుసుం చెల్లించాలన్నారు. రెవిన్యూ సర్వే అధికారులు గ్రామసభలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ స్వరూప రాణి, మండల సర్వేయర్ మార్కండేయ, గ్రామ రెవెన్యూ అధికారులు విలేజ్ సర్వేయర్, రైతులు పాల్గొన్నారు.



## కార్యకర్తకు బీమా పరిహారం అందచేత

**గూడూరు, మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పార్టీ కార్యకర్త చెంచయ్య కుటుంబానికి ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్ కుమార్ బీమా సాయం అందచేశారు. శనివారం మధ్యాహ్నం ఇంటి వద్దనే మృతుని భార్యకు 5లక్షల రూపాయల పరిహారం అందించారు. పార్టీ సభ్యత్వం ఉన్న చెంచయ్య ఇటీవల ఆటోబోల్తా పడి ప్రమాదవ శాత్తు చనిపోయారు. పార్టీ సభ్యత్వం కలిగి ఉండటంతో పార్టీ బీమా ఇస్తూ బాధిత కుటుంబాలను ఆదుకుంటామని పేర్కొన్నారు. గూడూరు మండలం విందూరు గ్రామం పార్టీ కార్యకర్త చిల్లకూరు చెంచయ్య కుటుంబానికి పార్టీ సంక్షేమ నిధి (సభ్యత్వం ఉండి చనిపోయిన వారికి) మంజూరు అయిన రూ.5 లక్షలను వారి కుటుంభ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పెంచలరెడ్డి, నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## డి-లిమిటేషన్ ను వ్యతిరేకించండి.. దక్షిణ భారతదేశాన్ని కాపాడండి

**-మేధావులకు అన్నపూర్ణమ్మ పిలుపు**



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** డి-లిమిటేషన్ చేయడం వల్ల మన దక్షిణ భారతదేశం లోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ,కర్ణాటక,కేరళ,తమిళనాడు రాష్ట్ర ప్రజలు నష్టపోతారని,అలాగే పార్లమెంటులో ఎంపీల సంఖ్య తగ్గడంతో మనవారిని మెడపట్టి బయటకు గెంటేస్తారని..కావున మేధావులు ఇప్పటికైనా మౌనం వీడి, కేంద్రంపై పోరాడటానికి ముందుకు రావాలని కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త, మాజీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు, శ్రీకాళహస్తి ఆలయ మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ జంగాలపల్లి అన్నపూర్ణమ్మ, ఆమె భర్త జంగాలపల్లి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం జనాభా ప్రాతిపదికన ఎంపీ సీట్లు కేటాయిస్తే ఉత్తర భారతదేశానికి అధిక ఎంపీలు ఉంటారని,దక్షిణ భారతదేశంలో ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని తద్వారా దక్షిణ భారతదేశ రాష్ట్రాలకు అన్ని విధాల అన్యాయం జరుగుతుందని వాపోయారు.ఒకప్పుడు దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు అన్నారు.కానీ నేడు ప్రపంచ భాషలందు తెలుగు లెస్స అని తాము చెబుతున్నామన్నారు.ప్రపంచ దేశాలలో మన తెలుగు వారందరు ఉన్నారు.కావున విద్యార్థులకు తెలుగులోనే పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.త్రిభాషా విధానం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తూ దేశంలో హిందీలో పరీక్షలు పెడుతూ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ఉత్తర భారత దేశ ప్రజలే నాటుకు పోయి మన పిల్లలు బలైపోతున్నారన్నారని విచారం వ్యక్తం చేశారు.పన్నుల వాటా విషయానికి వస్తే..దక్షిణ భారత రాష్ట్రాలు 100 రూపాయలు కేంద్రానికి చెల్లిస్తే..మనకు పదో అరకు కేంద్రం తిరిగి ఇస్తుంది.అదే ఉత్తర భారత దేశ రాష్ట్రాలు 100 రూపాయలు పన్నులు కడితే..ఆ రాష్ట్రాలకు 12 వేల నుంచి 15 వేల వరకు కేంద్రం చిల్లిస్తోందని మండిపడ్డారు.దక్షిణ భారతదేశ రాష్ట్రాలకు కేంద్రం ఎంత ద్రోహం చేస్తుందో మేధావులు అలాగే ప్రజలు ఆలోచించాలని కోరారు.డి-లిమిటేషన్ కు వ్యతిరేకంగా 2018 నుంచే పోరాటం కొనసాగుతోందని,ఇప్పుడు కనుక నిర్లక్ష్యం చేస్తే..ఏడాదిలోపు కేంద్రం కచ్చితంగా డి-లిమిటేషన్ చేస్తుందని,కావున మేధావులు కళ్ళు తెరిచి,మౌనం వీడి దక్షిణ భారతదేశాన్ని కాపాడుకోవడానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

## ఉపాధి బకాయిలు చెల్లించి..కూలీల ఆకలి తీర్చండి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు**



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసిన వ్యవసాయ కూలీలకు మూడు నెలల పైగా కూలీలు అందక జిల్లాలో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. కావున తక్షణం ఉపాధి హామీ డబ్బులను ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండ్ చేశారు.ఈ మేరకు శనివారం డిఆర్ఓ శ్రీనివాసరావును ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వం వహిస్తున్న గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు డబ్బులు చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నారంటే..ఆయన మాటలు తప్ప చేతలు లేదనేది అర్థమవుతుందని అన్నారు. జిల్లాలోని లక్షలాది మంది కూలీలు తమ అవసరాలు తీర్చుకోలేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే కూలీలు బకాయిలు చెల్లించి వారి అవసరాలను తీర్చాలని కోరారు.నెలల తరబడి కూలీ డబ్బు రాకపోవడంతో ఉపాధి పనులకు కూలీలు రావడం కూడా తగ్గిపోతున్నదని తెలిపారు. ఉపాధి హామీ లక్ష్యాన్ని నీరు కార్చే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించడం శోచనీయమన్నారు.. ఈ కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్. శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం నిర్వహించాలి

**- శ్రీకాళహస్తి టూ టౌన్ సీఐ నాగార్జున రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వినాయక నిమజ్జనం వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని శ్రీకాళహస్తి రెండవ పట్టణ సీఐ నాగార్జునరెడ్డి తెలిపారు. శనివారం ఆయన వినాయక కమిటీ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. గణపతి మండపాలకు విద్యుత్ తీగలను ఎవరూ అనవసరంగా ముట్టుకోకుండా చూసుకోవాలన్నారు. కవర్ లేని హాలోజన్, లాంపులను వాడవదన్నారు. రాత్రి సమయంలో ముగ్గురు వాలంటీర్లు మండపంలో నిద్రించాలన్నారు. ఇక మండలపాల వద్ద పందులు, కుక్కలు రాకుండా స్టేజీ కింద ఖాళీ స్థలంలో చెక్కతో మూసి ఉంచాలన్నారు. ఇక మండపాల వద్ద అగ్ని ప్రమాదాలకు కారణమయ్యే బాణాసంచ తదితర వస్తువులను ఉంచరాదని తెలిపారు. మండపాల వద్ద జరిగే కార్యక్రమాలు రోడ్డుపైకి రాకుండా నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాత్రి సమయంలో మండపాలను మూసే సమయంలో నూనె దీపం విషయంలో జాగ్రత్తలు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని చెప్పారు. వినాయక మండపాల వద్ద కొత్త వస్తువులు, బ్యాగులు, బ్రీఫ్‌కేసులు, బొమ్మల వస్తువలపై నిఘా ఉంచాలన్నారు. అందులో పేలుడు పదార్థాలు ఉండే అవకాశం ఉందని చెప్పారు. ప్రతిరోజు మండపాలను కమిటీ సభ్యులు సోదా చేసి ఏదైనా అనుమానిత వస్తువులు ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. భక్తులు తమ వెంట తెచ్చే లగేజీ, బ్యాగులను మండపాల వద్ద అనుమతించకూడదన్నారు. ఇక మండపాల వద్ద వాహనాలు పార్కింగ్ చేయకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందన్నారు. ఆదివారం నిర్వహించే నిమజ్జన వేడుకలను డీజేలు టపాసులు బాణాసంచాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుని శాంతిభద్రతల సీసీ కెమెరాలు పరిరక్షణల నడుమ ప్రశాంత వాతావరణంలో పూర్తిచేయాలని సూచించారు.

## స్థానిక ప్రజా ప్రతినిధులకు తెలియకుండానే క్వారీలకు అనుమతా...?

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** స్థానిక ఎంపీటీసీ, సర్పంచ్ లకు తెలియకుండానే క్వారీలకు అధికారులు అనుమతులు ఇవ్వడం ఏమిటని కొమరకుంట ఎంపీటీసీ సభ్యులు ముని చంద్రారెడ్డి ప్రశ్నించారు. వెదురుకుప్పం మండల సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ నాగరాణి అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది. సమావేశంలో వెదురుకుప్పం ఎంపీటీసీ సభ్యురాలు రాధిక మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో వచ్చిన పథకాల వివరాలను ప్రజా ప్రతినిధులకు సంబంధించిన శాఖ అధికారులు తెలియజేయడం లేదన్నారు. ముఖ్యంగా వర్షాలు పడుతున్న సమయంలో నీటి పారుదల శాఖ అధికారులు మండలంలో అందుబాటులో ఉండడం లేదన్నారు. అనంతరం జడ్పిటిసి సభ్యులు చలం పాలెం సుకుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు అన్ని వసతులు కల్పించే విధంగా చర్యలు



చేపట్టాలని కోరారు. వ్యవసాయాధికారి వనిత మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాల గురించి సభకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పురుషోత్తం, తహసిల్దారు బాబు, ఎస్సై వెంకటసుబ్బయ్య, చవట గుంట సింగిల్ విండో అధ్యక్షులు బోడి రెడ్డి సుధాకర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు



## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు శ్రీచైతన్య విద్యార్థుల ఎంపిక

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం శ్రీరామ్ నగర్ శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులు ఈనెల 28 వతేదీ తిరుపతిలో జరిగిన ఉమ్మడి చిత్తూరు జిల్లా అథ్లెటిక్స్ పోటీలలో విశిష్ట విజయాన్ని సాధించారు. షాట్ పుట్ పోటీలలో అండర్ 16 లో బాలుర విభాగంలో తొమ్మిదవ తరగతికి చెందిన జెషిత్ హర్ష మొదటి స్థానాన్ని సంపాదించి బంగారు పథకాన్ని సొంతం చేసుకోగా, అండర్ 14 లో బాలికల విభాగంలో 8 వ తరగతి యశస్వి రెండవ స్థానాన్ని సంపాదించి రజిత పథకాన్ని సొంతం చేసుకోగా, ధృవి (7వ తరగతి)మూడవ స్థానంలో నిలిచి కాంస్య పథకాన్ని సొంతం చేసుకుని రాష్ట్రస్థాయిలో పాఠశాలకు కీర్తి ప్రతిష్టలను నిలబెట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రూపాదేవి మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ,కృషి, పట్టుదల క్రమశిక్షణ వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ఏ.జి.ఎం సురేష్ మాట్లాడుతూ క్రీడలలో సాధించిన విజయాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుటమే కాకుండా మన సంస్థ ప్రతిష్టలు మరింత పెంచాయని తెలిపి విజేతలుగా నిలిచిన ప్రతి విద్యార్థికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ బాలాజీ, పి.ఈ.టి మేఘన, ఇన్చార్జులు త్రివేణి, కల్పన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంచార, జాతులు విముక్త దినోత్సవంలో డాక్టర్ చంద్రప్ప

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఆగస్టు 30న శనివారం విజయవాడ ది వెన్యూ ఫంక్షన్ హాల్ ఆవరణలో స్ఫూర్తి పేరిట సంచార, అర్ధసంచార జాతుల విముక్త దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి బీజేపీ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు, సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్ చంద్రప్ప హాజరయ్యారు. ఓబీసీ జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్, బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, ఆంధ్రప్రదేశ్ ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు రొంగలి గోపి శ్రీనివాస్ నాయకత్వాన నిర్వహించిన ఈ సభలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంచార అర్ధసంచార జాతుల చరిత్రాత్మక పోరాటం, బ్రిటిష్ ప్రభుత్వం విధించిన క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్ వల్ల ఎదుర్కొన్న అన్యాయాలు, స్వాతంత్ర్యం అనంతరం జరిగిన మార్పులు, ఇప్పటికీ ఉన్న సమస్యలు ఈ సభలో విస్తృతంగా చర్చించబడ్డాయి. ఈ వర్గాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు.



వేణుగోపాల్ స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం

కార్వేటినగరం మేజర్‌న్యూస్: కార్వేటినగరంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం ఆలయం వద్ద కృష్ణ స్వామి రాజు బెంగళూరుకు చెందిన, కార్వేటినగరం చెందిన చక్రవర్తి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్ కుమార్ భక్తులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ నగర్ విజయ గణపతి ఆలయంలో అన్నదానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఎన్టీఆర్ నగర్ వినాయక స్వామి కమిటీ సభ్యులు శ్రీ శ్రీ విజయ గణపతి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భరతనాట్యం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమణ, ఆకుల గురుమూర్తి, మధు, రమేష్, మురగయ్య, మురళి, సుధాకర్, వంశీ, మునస్వామి మిథున్, ధనుష్, గురు, మోహన్ కృష్ణ,వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానం నిజమౌనా!

- వింతదూడ జననం

**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** మండలంలోని శెట్టిపేట గ్రామ పంచాయతీ, మేకలచిన్నే పల్లి కి చెందిన మునస్వామి రాజు పొలం వద్ద తను పోషిస్తున్న ఆవు శనివారం ఉదయాన్నే పెయ్య దూడకు జన్మ నిచ్చింది. ఐతే సదరు పెయ్యదూడ వింతగా పుట్టడం విశేషం. ఐతే సదరు దూడకు గోపురం వీపుపైన పుట్టడంతో అందరూ ఆశ్చర్యం పొందారు. ఐతే మునస్వామి రాజు వాళ్ళ కుటుంబం గత కొంతకాలం గా వీరాంజనేయ స్వామి ఆలయం ఏర్పాటుచేసి అక్కడ పూజలు నిర్వహించేడివారు. స్వామివారి కృపాకటాక్షాలు మాపై చూపి ఆ దేవుడే ఇటువంటి దూడను మా ఇంట పుట్టించాడని వారువాపోయారు. ఈ విషయం ఈ నోటా ఆనోటా పాకి మండలం అంతా వ్యాపించినది.వింత దూడను చూడడానికి ప్రజలు తండోపతండోలుగా వస్తున్నారు. బ్రహ్మం గారి కాలజ్ఞానం వలన ఈ విధంగా జరుగుతుందని ప్రజలు ఆ నోట ఈ నోట అనుకుంటున్నారు. ఇటువంటి వింత దూడలు గతంలో కూడా చౌడేపల్లి మండలంలో చాలా చోట్ల జన్మించాయి. ఈమధ్య కాలంలో గడ్డం వారి పల్లి గ్రామపంచా యతీ పెద్ద కమ్మపల్లి గ్రామంలో కూడా వింత దూడ జన్మించినది. ఈ దూడకు నుదిటిన నామాలు పుట్టుకొచ్చా యి. ఇటువంటి వింతలు మన చుట్టుప క్కల జరు గుతుండడంతో వీర బ్రహ్మం కాలజ్ఞానం ద్వా రా ఈ విధంగా జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు.





### ఘనంగా పతిరాజు పుట్టినరోజు వేడుకలు

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** మండలం లో నీ తెలుగుదేశం పార్టీ నాయకులు మాదిరాజు లక్ష్మణ రాజు (పతి రాజు) జన్మదిన సందర్భంగా అభిమానులు తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక బస్టాండ్ లో ఘనంగా నిర్వహించారు.బాణసంచా పేల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కేక్ కటింగ్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా సింగల్ విండో అధ్యక్షులు హరి రాయల్ మాట్లాడుతూ మంచితనానికి మారుపేరుగా ఉన్న పతి రాజుకు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకొనే భాగ్యం దేవుడు ప్రసాదించాలని ఆయన కోరుకుంన్నట్లు వివరించారు. చౌడేపల్లి బస్టాండ్ లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువనాయకులు కార్తీక్,బోయకొండ శివన్న,నారాయణరాజు, అప్పినపల్లి రామకృష్ణ, సాగర్, నాగభూషణం, గణేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో 11 ఉన్నత పాఠశాలకు వీటుహెల్ప్ యు సంస్థ క్రీడా పరికరాలు వితరణ

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని 11 ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు హైదరాబాద్ జీటా గ్లోబల్ నిర్వహణ వీ టు హెల్ప్ యు స్వచ్ఛంద సంస్థ క్రీడా పరికరాలను వితరణ చేశారు. శనివారం సత్యవేడు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి హెచ్ఎం పాండురంగయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వీటుహెల్ప్ యు స్వచ్ఛంద సంస్థ సభ్యులు బాలచంద్రారెడ్డి,రాకేష్ ఎంఈఓ రవితో కలిసి క్రీడా పరికరాలను ఆయా పాఠశాల పీఈటి మాస్టర్ లకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వీటు హెల్ప్ యు స్వచ్ఛంద సంస్థ సభ్యులు బాలచంద్రారెడ్డి మాట్లాడుతూ క్రీడారంగంలో విద్యార్థులు వారి సత్తాను చాటాలన్న ఉద్దేశంతో పాఠశాల విద్యార్థులకు క్రీడా పరికరాలను తమ స్వచ్ఛంద సంస్థ అందిస్తుందన్నారు.పాఠశాలలో క్రీడా పరికరాలు అందుబాటులో ఉండటం వల్ల విద్యార్థుల అభివృద్ధికి తగ్గట్టు వారు క్రీడా రంగాన్ని ఎంచుకొని అనుకున్న లక్ష్యాలను సాధించుకోవచ్చునన్నారు. గత ఏడాది కూడా తమ సంస్థ తరపున విద్యార్థుల్లో కంప్యూటర్ పరిజ్ఞానం పెంచాలని ఉద్దేశంతో పాఠశాలకు కంప్యూటర్ పరికరాలను అందించిన విషయాన్ని ఆయన గుర్తు



చేశారు.అంత మునుపు 11 ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు దాదాపు 81 వేల రూపాయలు విలువ చేసే క్రీడా పరికరాలను అందించారు.ఇందులో ముఖ్యంగా వాలీబాల్, ఫుట్బాల్, త్రోబాల్, టెన్నికాయస్, క్యారం బోర్డు, స్టార్ బాల్ వంటి క్రీడా పరికరాలు ఉన్నట్లు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల పిఈటి మాస్టర్ మురళి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిఈటి మాస్టర్లు వెంకట కృష్ణయ్య,మనీ, భాస్కర్, షమీకుమార్, వెంకటేశు, ఢిల్లీ రాణి, రాజాది, నాగరాజు పలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎం.టెక్, ఎంబిఎ ద్వితీయ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో విజయదుంధిబి మోగించిన కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్) జులై నెలలో నిర్వహించిన ప్రథమ సంవత్సరం ఎంటెక్ ఎంబిఎ ద్వితీయ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను బి.సి.ఎన్ విద్యాసంస్థల ఛైర్మన్ డా బి.సి నాగరాజ్ , వైస్ -ఛైర్మన్ డా .ఎన్. సునీల్ రాజ్, జవహర్ లాల్ నెహ్రు సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురము, ఎగ్జామినేషన్స్ పరిశీలకులు ప్రొఫెసర్ డా.వి.బి. చిత్ర, ప్రిన్సిపాల్ డా ఎస్.సుధాకరబాబు, వైస్-ప్రిన్సిపాల్ డా.ఎస్.భాస్కరస్, కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎక్జమినేషన్స్ ఎం.సోమసుందరంలు కలసి సంయుక్తంగా శనివారం నాడు విడుదల చేసారు. ఈ సందర్భంగా బి.సి. ఎన్ విద్య సంస్థల అధినేత డా బి.సి నాగరాజ్ మాట్లాడుతూ ఎంటెక్ %d%ఎంబిఎ ద్వితీయ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచినందుకు సంతోషం వ్యక్తపరిచారు. ఈ విజయాన్ని కొనసాగిస్తూ, కళాశాల లోని వనరులను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తుకు ప్రణాళికలు వేసుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. ఎం.టెక్ ద్వితీయ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను పరిశీలిస్తే కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఎ.వికాంబరం 89.19% మార్కులతో ప్రథమ స్థానం లోను, పవర్ ఎలక్ట్రానిక్స్ విభాగానికి చెందిన పి.దయాసాగర్, 88.78% మార్కులతో ద్వితీయ స్థానంలోను అదే విభాగానికి చెందిన పఠాన్ గౌసల్ అజాం 86.89% మార్కులతో తృతీయ స్థానం లోను ఉత్తీర్ణత సాధించారు. అదేవిధంగా ఎం బి ఏ ద్వితీయ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను పరిశీలిస్తే ఎస్. సౌమ్య శ్రీ,87.13% మార్కులతో ప్రథమ స్థానం లోను, బి.ఎల్. నాగలక్ష్మి, 87% మార్కులతో ద్వితీయ స్థానం లోను వి.హర్షిత, 83.25% మార్కులతో తృతీయ స్థానం లోను మరియు అత్యధిక శాతం విద్యార్థులు డిస్టెంక్షన్ మరియు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు.ఈ విజయానికి కారణమయిన విద్యార్థులను మరియు అధ్యాపకులను బిసిఎన్ విద్యాసంస్థల ఛైర్మన్ డా .బి.సి.నాగరాజ్ , కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ వైస్ -ఛైర్మన్ డా . ఎన్ .సునీల్ రాజ్ , సెక్రటరీ ఎన్ .సాగర్ రాజ్ మరియు విభాగాధిపతులు అభినందించారు.



# చాందినికి డాక్టరేట్ ప్రదానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీపద్మావతి మహిళా వర్సిటీ పరిశోధన విద్యార్థిని ఎం.చాందినికి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య అనురాధ తెలిపారు. ఈమె డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ ఆచార్య జె కాత్యాయని మార్గదర్శకత్వంతో 'యాన్ ఇంటెలిజెంట్ టూరిజం ఇన్ఫర్మేషన్ సిస్టమ్' అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించారు. ఇందుకుగాను పరిశోధన విద్యార్థిని ఎం చాందినికి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు ఆచార్యులు, పరిశోధకులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

# నగరిలో స్త్రీ శక్తి విజయోత్సవ సభ



**నగరి, మేజర్ న్యూస్:** సూపర్ సిక్స్-సూపర్ హిట్ సందర్భంగా భారీగా తరలివచ్చిన మహిళలు నగరి నియోజకవర్గ కేంద్రం నగరి మార్కెట్ యార్డ్ నందు స్త్రీ శక్తి- సూపర్ సిక్స్ -సూపర్ హిట్ విజయోత్సవ సభలో పాల్గొన్న నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కాకానిని కలిసిన మహిళా మండల అధ్యక్షురాలు పిండుకూరు మౌనిక రెడ్డి



**ఓజిలి,మేజర్ న్యూస్:** మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని సూళ్లూరుపేట వైకాపా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య లతో కలిసి ఓజిలి మండలం నూతన మహిళా అధ్యక్షురాలు మాచవరం సర్పంచ్ పిండికూరు మౌనిక రెడ్డి, వైకాపా నాయకులు పిండుకూరు మధు సూదన్ రెడ్డి శనివారం మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఓజిలి మహిళా మండల అధ్యక్షురాలుగా పిండూకూరు మౌనిక రెడ్డి సందర్భంగా ఆమెను మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలకు అండగా నిలవాలని తెలియజేశారు. మండలంలో జరుగుతున్న విషయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపా విజయం సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఉమ్మడి చిత్తూరు జిల్లా లెవెల్ ఛాంపియన్షిప్ 2025లో పలమనేరు విద్యార్థిని సన్మానించిన లక్ష్మీపతి మిత్ర బృందం



**పలమనేరు మేజర్ న్యూస్:** నిన్న తిరుపతిలో కెవిఎస్ గ్రౌండ్స్ తుమ్మలగుంటలో జరిగిన, ఉమ్మడి చిత్తూరు జిల్లా లెవెల్ ఛాంపియన్షిప్ 2025 లో, మన పలమనేరుకు చెందిన, యూనివర్సల్ స్కూల్ లో ఎనిమిదవ తరగతి చదువుతున్న, శ్రీపురం సురేష్ కుమార్, గిరిజా వాణిల కుమార్తె, నిధి శ్రీ, రెండవ స్థానంలో నిలిచింది.అండర్ 14 విభాగంలో లాంగ్ జంప్ 2.95 మీటర్లు. రన్నింగ్ 60 మీటర్స్ 9.95 సెకండ్లు.షాట్ పుట్ బ్యాక్ త్రో 12 మీటర్లు. ఈ మూడు విభాగాలలో, జిల్లాస్థాయిలో రెండవ స్థానం సంపాదించి, నెక్స్ట్ లెవెల్ కు ఎంపికయింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని లక్ష్మీపతి మిత్ర బృందం ఆ అమ్మాయిని శాలువా మెమెంటో నగదు పురస్కారం, పూల బొకేతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మాయి మరిన్ని అవార్డులు భవిష్యత్తులో గెలుచుకోవాలని, అంతర్జాతీయ స్థాయిలో, అథ్లెటిక్స్లో భారతదేశం తరపున పాల్గొనాలని దీవించి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ నేషనల్ సెక్రటరీ మధుమోహన్రావు, శ్రీ జ్ఞానేశ్వరి ట్యుటోరియల్స్ ఫౌండర్ లోకేష్ మరియు వ్యాపారవేత్త లక్ష్మీపతి పాల్గొన్నారు.



# స్మశాన స్థలం సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే భానుకు వినతి



**నగరి, మేజర్ న్యూస్:** నగరి నియోజకవర్గం విజయపురం మండల పరిధిలోని మిట్టూరు గ్రామానికి చెందిన దక్షిణ ఆది ఆంధ్రవాడ స్మశాన స్థలం సమస్య పరిష్కరించాలని గ్రామస్థులు ఈ నెల 22 వ తేదిన ధర్నా చేశారు. అయితే తహసీల్దారు కిరణ్ సమస్యను పరిష్కారిస్తామని చెప్పడంతో ధర్నా విరమించారు. వారం రోజులు ఎలాంటి పరిష్కారం చూపకపోవడంతో వారు స్థానిక ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ను కలిసి, సమస్యలను విన్నవించారు. దీంతో ఎమ్మెల్యే భాను ప్రకాష్ తహసీల్దారు వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. శుక్రవారం ఉదయం గ్రామస్థులు తహసీల్దారు ను కలిసి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ 30 సంవత్సరాల క్రితం నుంచి చెరువు గట్టు మీద తమకు చెందిన వారిని పూడ్చిపెట్టి స్మశనాలకు వాడుకుంటున్నామని, అయి తే ప్రస్తుతం వర్షాల కారణంగా ఇబ్బందులు పడుతున్నామని గుర్తు చేశారు. తమకు శాశ్వతంగా స్మశాన స్థలాన్ని చూపాలని వారు తహసీల్దారుకు విన్నవించారు. మిట్టూరు గ్రామంలో చింతల గుంట పొరంబోకు స్థలాన్ని తమకు స్మశాన స్థలంగా ఇవ్వాలని తహసీల్దారును కోరారు. అయితే తహసీల్దారు మాట్లాడుతూ గత కొంత కాలంగా అదే గుంట పొరంబోకు స్థలంలో వైసీపీ నాయకులు వినియోగంలో ఉందని తెలిపారు. వైసీపీ నాయకులతో మాట్లాడి తగిన విధంగా న్యాయం చేస్తామని తెలిపారు. అలాగే మిట్టూరు గ్రామంలో ప్రభుత్వ భూములను గుర్తించి, స్మశాన వినయోగానికి అనువుగా ఉంటే ప్రదేశాన్ని చూపిస్తామని హామీ ఇచ్చారు.

# మధు మోహన్ దాస్ సేవలు శ్లాఘనీయం

**- అంగరంగ వైభవంగా పదవీ విరమణ కార్యక్రమం**
**- ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఎంపిపి పోలంరెడ్డి**
**- పలువురు ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు వెల్లువ**

**పెళ్లకూరు, మేజర్న్యూస్ :** పెళ్లకూరు మండలంలోని అనకవోలు, నెలబల్లి, పునబాక, కలవకూరు ఇలా వివిధ పంచాయతీలలో పంచా యతీ కార్యదర్శి గా విధులు నిర్వహించి శనివారం తన పదవకు విరమణ చేపట్టిన పంచాయతీ కార్యదర్శి చికోలు మధు మోహన్ దాస్ సేవలు శ్లాఘనీయమని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి కొనియాడారు.మండలంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన ముఖ్య



అతిధులుగా పాల్గొన్నారు.ఈ సందర్బంగా పంచాయతీ కార్యదర్శి మధు మోహన్ దాస్ ను వారి సతీమణి స్వర్ణ కుమారి ని ఆయన దుస్సాలవాతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ మండలంలో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహించిన మధు మోహన్ దాస్ తనదైన శైలిలో మంచి పనితీరును కనబరచారాని అభినందించారు. తన విధులను అత్యంత సమర్థవం తంగా, బాధ్యతతో నిర్వర్తించేవారని చెప్పారు. అంకితభావం, నిబద్ధ తకు మధు మోహన్ దాస్ ప్రతిరూపమని పేర్కొన్నారు. నేటి తరం ఉద్యోగులు ఆయన పనితీరును చూసి స్ఫూర్తి పొందాలని కోరారు. మండలంలో ఉన్న కొద్దిపాటి సమర్థవంతమైన అధికారుల్లో మధు మోహన్ దాస్ ఒకరని కొనియాడారు. మధు మోహన్ దాస్ ఉద్యోగ విరమణ చేసినప్పటికీ, అవసరమైతే భవిష్యత్తులో ఆయన సేవలను వినియోగించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా,డిఎల్పిఓ వెంకట రమణ,ఎంపిడిఓ లు ప్రమీల రాణి,కె.సురేష్ బాబు,ఎంఈఓ మించల శంకరయ్య,ప్రజా ప్రతినిధులు,అధికారులు,సచివాలయ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు,బంధువులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితం ప్రైవేటు ఆధీనంలో... విద్యార్థుల జీవితం కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి

**- వర్సిటీల భవితవ్యం ఆగమ్య గోచరమేనా...!**
**- పశ్నాపత్రాల మూల్యాంకన, ఫలితాల వెల్లడిపై టెండర్లకు వర్సిటీలు ఆహ్వానం**
**- కార్పొరేట్ సంస్థలకు ఆహ్వానం పలకనున్న అధికారులు**
**-వర్సిటీని ప్రైవేటీకరణ చేసే కుట్రకు యత్నం**
**- ప్రైవేటు పరం చేస్తే అడ్డుకుంటామంటున్న విద్యార్థి సంఘాలు**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్న్యూస్ :** యూనివర్సిటీల భవితవ్యం ఆగమ్యగోచరంగా తయారైంది. కూటమి ప్రభుత్వం విద్యావ్యవస్థను సర్వనాశం చేస్తున్న నేపథ్యంలో వర్సిటీలలో ప్రైవేటు సంస్థల ఆధిపత్యాన్ని ప్రోత్సహించేందుకు మరో అడుగు ముందుకేస్తోంది. ఇందులో భాగంగా డిగ్రీ, పీజీ విద్యార్థుల అడ్మిషన్ల వివరాలతో పాటు విద్యార్థులకు నిర్వహించే సెమిస్టర్ పరీక్షలు, ప్రశ్నాపత్రాల మూల్యాంకనంతో పాటు, ఫలితాల వెల్లడి ఇక ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు అధికారులు అడుగులు వేస్తున్నారు. ఈ మేరకు ఓ పేరొందిన సాఫ్ట్వేర్ కంపెనీ సూచనల మేరకు ఎస్వీయూ అధికారులు టెండర్లు పిలవనున్నారు. దీంతో ఉన్నత చదువులను అభ్యసించే విద్యార్థుల పరిస్థితి దయనీయంగా మారనుంది.

**టెండర్లను ఆహ్వానించే దిశగా అడుగులు:** ఎగ్జామినేషన్ సెక్షను ప్రక్షాళణ చేస్తున్నామంటూ వర్సిటీ అధికారులు ప్రైవేటు సంస్థలకు టెండర్లు ఆహ్వానించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఓ ప్రైవేటు ప్రశ్నాపత్రాల మూల్యాంకనంతో పాటు, ఫలితాల వెల్లడి ఇక ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు అధికారులు అడుగులు వేస్తున్నారు. ఈ మేరకు ఓ పేరొందిన సాఫ్ట్వేర్ కంపెనీ సూచనల మేరకు ఎస్వీయూ అధికారులు టెండర్లు పిలవనున్నారు. దీంతో ఉన్నత చదువులను అభ్యసించే విద్యార్థుల పరిస్థితి దయనీయంగా మారనుంది. విద్యార్థుల భవిత్యం పూర్తిగా ప్రైవేటు, కార్పొరేట్ సంస్థల ఆధీనంలోకి వెళ్లనుంది.

**టెండర్లను ఆహ్వానించే దిశగా అడుగులు:** ఎగ్జామినేషన్ సెక్షను ప్రక్షాళణ చేస్తున్నామంటూ వర్సిటీ అధికారులు ప్రైవేటు సంస్థలకు టెండర్లు ఆహ్వానించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఓ ప్రైవేటు సంస్థకు అప్పగించాలనే ఉద్దేశంతో ఆ సంస్థ సూచించిన ఆదేశాలతో తూతూ మంత్రంగా టెండర్లు పిలిచి ఇప్పటికే నిర్ణయం తీసుకున్న బహుళ జాతి కంపెనీ చేతుల్లో పెట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దీంతో విద్యార్థుల అడ్మిషన్ల ప్రక్రియ నుంచి డిగ్రీ, పీజీ, ప్రొఫెషనల్ కోర్సుల పరీక్షల నిర్వహణ, పేపర్ల మూల్యాంకన, ఫలితాల వెల్లడిని ప్రైవేటు సంస్థల చేతులలో పెట్టేందుకు నిర్ణయం తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.

**వర్సిటీల భవితవ్యం ఆగమ్యగోచరం:** ప్రశ్నాపత్రాల మూల్యాంకనంతో పాటు, ఫలితాల వెల్లడి ఇక ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు అధికారులు అడుగులు వేస్తున్నారు. ఈ మేరకు ఓ పేరొందిన సాఫ్ట్వేర్ కంపెనీ సూచనల మేరకు ఎస్వీయూ అధికారులు టెండర్లు పిలవనున్నారు. దీంతో ఉన్నత చదువులను అభ్యసించే విద్యార్థుల పరిస్థితి దయనీయంగా మారనుంది. విద్యార్థుల భవిత్యం పూర్తిగా ప్రైవేటు, కార్పొరేట్ సంస్థల ఆధీనంలోకి వెళ్లనుంది.

**టెండర్లను ఆహ్వానించే దిశగా అడుగులు:** ఎగ్జామినేషన్ సెక్షను ప్రక్షాళణ చేస్తున్నామంటూ వర్సిటీ అధికారులు ప్రైవేటు సంస్థలకు టెండర్లు ఆహ్వానించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఓ ప్రైవేటు సంస్థకు అప్పగించాలనే ఉద్దేశంతో ఆ సంస్థ సూచించిన ఆదేశాలతో తూతూ మంత్రంగా టెండర్లు పిలిచి ఇప్పటికే నిర్ణయం తీసుకున్న బహుళ జాతి కంపెనీ చేతుల్లో పెట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దీంతో విద్యార్థుల అడ్మిషన్ల ప్రక్రియ నుంచి డిగ్రీ, పీజీ, ప్రొఫెషనల్ కోర్సుల పరీక్షల నిర్వహణ, పేపర్ల మూల్యాంకన, ఫలితాల వెల్లడిని ప్రైవేటు సంస్థల చేతులలో పెట్టేందుకు నిర్ణయం తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ మేరకు త్వరలో టెండర్లు పిలవనున్నట్లు తెలుస్తోంది.

**విద్యార్థుల భవితవ్యం ఆగమ్యగోచరం:** అత్యధికంగా వర్సిటీలలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తుంటారు. కానీ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూటమి ప్రభుత్వం ఉన్నత విద్యను దూరం చేస్తోంది. ఇందులో భాగంగానే ఇప్పటికే ఎస్వీయూ లాంటి ప్రధాన వర్సిటీలలో పలు కోర్సులను రద్దు చేస్తూ అధికారులు చర్యలు తీసుకున్నారు.

**ప్రైవేటుకు మేము వ్యతిరేకం:** రాయలసీమలోనే ప్రతిష్టాత్మకమైన వర్సిటీని ప్రైవేటు పరం చేసే విధంగా అధికారులు నిర్ణయాలు తీసుకుంటే అడ్డుకుంటాం. పరీక్షల విభాగాన్ని టీసీఎస్ కంపెనీ లాంటి ప్రైవేటు సంస్థలు టెండర్లకు ఆహ్వానిస్తే అడుకుంటాం. పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని విద్యార్థి సంఘాల నేతలు మండిపడుతున్నారు.

# ఏఎంసీ డైరెక్టర్లుగా పవిత్ర రెడ్డి, కోటేశ్వరరావులు నియామకం





**ఓజిలి,మేజర్ న్యూస్** నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఏఎంసీ డైరెక్టర్లుగా ఓజిలి మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు దువ్వూరు పవిత్ర రెడ్డి, కాటూరు కోటేశ్వరరావును నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్లుగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఓజిలి తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు దువ్వూరు పవిత్ర రెడ్డి, కాటూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం , మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు దక్కడం ఖాయమని వారు సంతోషం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం మా మీద నమ్మకంతో మా సేవలకు గుర్తించి మా మీద నమ్మకంతో ఏఎంసీ డైరెక్టర్లుగా మమ్మల్ని నియమించినందుకుగాను సీఎం నారా చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి , సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కి, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం కి రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలియజేశారు. రైతులకు సేవ చేసినందుకు కూటమి ప్రభుత్వం బాధ్యత గల పదవిని అప్పగించిందని వారి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని రైతులకు అండగా ఉంటానని అలాగే పార్టీకి మంచి పేరు తీసుకొస్తామని వారు తెలియజేశారు.

# వినాయక విగ్రహం వద్ద భారీ అన్నదానం



**నాయుడుపేట, మేజర్ న్యూస్** నాయుడుపేటలోని శ్రీవారి మీసేవ సెంటర్ సమీపంలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత 29 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో యువత ఎంతో వేడుకగా చవితి వేడుకలు నిర్వహించుకుంటూ వస్తున్నారు. చవితి వేడుకల్లో భాగంగా శనివారం భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. రాజగోపాల్ పురం రెండో వీధిలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద



కమిటీ శనివారం లడ్డువేలం పాతం నిర్వహించారు. లడ్డు వేలంపాట ద్వారా దిలీప్ 40 వేలకు లడ్డూను సొంతం చేసుకున్నారు. అదేవిధంగా స్వామివారికి అలంకరించిన 10 రూపాయల నోట్ల మాలను తనుజ 22వేలకు సొంతం చేసుకున్నారు. లడ్డు నగదు మా లను సొంతం చేసుకున్న దిలీప్, తనుజాలను కమిటీ సభ్యులు సత్కరించి తీన్మార్ బ్యాండ్ల నడుమ ఊరేగింపు నిర్వహించారు..



## కూర్మాయి పంచాయతీ కమిటీ అధ్యక్షుడిగా గిరిధర్ రెడ్డి ఏకగ్రీవం

**పలమనేరు, మేజర్‌న్యూస్** రూరల్ మండలంలోని కూర్మాయి పంచాయతీ కమిటీ అధ్యక్షుడిగా ఆర్. గిరిధర్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. రైతు అధ్యక్షునిగా ఎన్. శ్రీనివాసులు రెడ్డిని మహిళా అధ్యక్షురాలుగా లక్ష్మమ్మని, యువజన అధ్యక్షునిగా సురేష్ బాబుని, కమిటీ సభ్యులను ఏకగ్రీవంగామండల కన్వీనర్ బాలాజీ నాయుడు స్టేట్ జనరల్ సెక్రెటరీ చెంగారెడ్డి జడ్పిటిసి మల్లికా రంగనాథం సర్పంచ్ చెంగమ్మ మోహన్ రెడ్డి ఎంపీటీసీ నాగరత్న విజయ్ ఇందరి సమక్షంలో కమిటీని ఎన్నుకోవడం జరిగినది.

## తవణంపల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**తవణంపల్లి మేజర్‌న్యూస్:** చిత్తూరు మండలంలోని తవణంపల్లి గ్రామంలో శనివారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్ర మం ఘనంగా జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర చౌదరి ముఖ్య అతిథిగా హాజరై కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ పార్టీ నాయకులు గాలి దిలీప్ కుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షులు వినాయక, రాష్ట్ర తెలుగు యువత సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆర్. శరవణ కుమార్, గ్రామ పార్టీ కార్యదర్శి వేలుశెట్టి, సంఘమిత్ర సుజాత పాల్గొన్నారు. గ్రామస్తుల తరపున పయని ఈసీ చంద్రవేలు శెట్టి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రేషన్ షాప్ డీలర్, విఆర్ఓ ముని, స్థానిక ప్రజలు ఈ కార్యక్ర మానికి సాక్ష్యులయ్యారు. గ్రామ అభివృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలు ప్రజలకు చేరే విధంగా పార్టీ నాయకులు కృషి చేస్తారని కార్యక్రమంలో పేర్కొన్నారు.

## హంద్రీనీవా కాలవలో జల హారతి



**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఏటవాకిలి పంచాయతీ ప్రసన్న య్య గారి పల్లి గ్రామ సమీపం లోని హం ద్రీనీవా కాలువకు నీళ్లు వదలడంతో టిడిపి నాయకులు శనివారం జల హారతులు పట్టారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు మాధవరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతోనే ఈ కాలువ పూర్తయిందని నీటిని కూడా విడుదల చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.సీ చైర్మన్ సమీపతి యాదవ్, సీనియర్ టిడిపి నాయకులు సివిరెడ్డి, మహిళ అధ్యక్షురాలు కవిత , మోపురి మోహన్, ప్రసాద్ స్వామి క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర్ , భీమ గాని పల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కమిటీకి అభినందనలు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్** ఉమ్మడి చిత్తూరు జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ నాన్ టీచింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆర్ఐఓ రాజశేఖర్ రెడ్డి అభినందించారు. ఇటీవల ఇంటర్ నాన్ టీచింగ్ అసోసియే షన్ కార్యవర్గం ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం నాన్ టీచింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఆర్ఐఓ రాజశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను ఆయన అభినందిస్తూ భవిష్యత్తులో నాన్ టీచింగ్ జిల్లా సభ్యులను అభినందిస్తూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ఆర్ ఐ ఓ రాజశేఖర్ రెడ్డికి జ్ఞాపికతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు కందాటి విశ్వేశ్వర రెడ్డి కార్యవర్గ సభ్యులు మాధవ నివాస్, ముని శంకర్ రెడ్డి, సాయి తేజ, మంజునాథ్, ప్రసాద్ పాల్గొన్నారు.

## దోమలు, కుక్కల బెడదకు నివారణ చర్యలు చేపడతాం



**పుంగునూరు మేజర్ న్యూస్:** పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో చైర్మన్ అలీమ్ భాష అధ్యక్షతన శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు త్యాగరాజు, కైరున్నిసాలు మాట్లాడుతూ పట్టణంలో కుక్కలు, దోమల బెడద తీవ్రంగా ఉందని, వీటిని నివారించాలని కోరారు. అలాగే ప్రతినెల సమావే శాలు నిర్వహించాలని సూచించారు. కమిషనర్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కుక్కల నివారణకు చర్యలు చేపడుతామన్నారు. దోమల నివారణకు ప్రతి రోజు ఫాగింగ్ చేస్తామని హామి ఇచ్చారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్లు నాగేంద్ర, సిఆర్.లలిత, డీఈఈ మహేష్, టీపిఎస్, జగదీశ్వర్‌రెడ్డి,ఆర్ఐలు నరేంద్రరాజు,నాగరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రుపేష్‌కుమార్, మునివెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

## లడ్డు ప్రసాదం వితరణ చేసిన విశ్రాంత డిఎస్‌పి



**పుంగనూరు మేజర్ న్యూస్:** కోనేటి వద్ద వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నందు శనివారం విశ్రాంత డి.ఎస్.పి సుకుమార్ బాబు తమ కుటుంబ సభ్యులు నమ్రత సులోచనలతో కలసి లడ్డు ప్రసాదాలు భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు రవికుమార్ పాల్గొన్నారు.



## మాచర్ల సిఐ వెంకటరమణను సన్మానించిన యువత

**నాయుడుపేట, మేజర్ న్యూస్** నాయుడుపేటలోని పాత బస్టాండ్ సెంటర్ లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాచర్ల సిఐ తురకా వెంకటరమణను పట్నానికి చెందిన అబ్రహం, దార్ల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పలువురు నాయకులు, స్థానిక యువత పలు సంఘాలను వారు సన్మానించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి సీఐ వెంకటరమణ పూలమాలు వేసి నివాళులర్పించారు. మంత్రం ఆయన్ను పలువురు శాలువాలతో సత్కరించారు. గతంలో వెంకటరమణ నాయుడుపేట ఎస్సైగా పనిచేస్తూ పలు సేవా కార్యక్రమాలు చేపట్టి ఉన్నారు. ఈ క్రమంలో అయినా సిఐ గా పదోన్నతి పొందడంతో ఆయన శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.


## శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో సెప్టెంబరు నెలలో విశేష ఉత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో సెప్టెంబరు నెలలో పలు విశేష ఉత్సవాలు జరుగనున్నాయి. సెప్టెంబరు 2న శ్రీ గోవింద రాజస్వామివారి అలయంలో పత్రోత్సవాలకు అంకురార్పణ సెప్టెంబరు 3 నుండి 5వ తేదీ వరకు పత్రోత్సవాలు, సెప్టెంబరు 7న చంద్రగ్రహణం సందర్భంగా మధ్యాహ్నం 3.30 గంటలకు ఆలయం మూత, సెప్టెంబరు 12, 19, 29వ తేదీల్లో శుక్రవారాల్లో సాయంత్రం 6 గంటలకు శ్రీ ఆండాళ్ అమ్మవారిని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. సెప్టెంబరు 14న రోహిణి నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు రుక్మిణి, సత్యభామ సమేత శ్రీపార్థసారధిస్వామివారు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. సెప్టెంబరు 22న ఉత్తర నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు ఉభయనాంచారులతో కలిసి శ్రీ గోవిందరాజ స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

## రాయలసీమకు నీళ్లు వస్తే

నాటకాలు ఆడడం వైసీపీకి అలవాటు..
**నీళ్లు తేవడం ఎన్డీఏకు అలవాటు**

# వైసీపీకి జీర్ణం కాదు..




- కుప్పానికి రెండేళ్ల ముందే కృష్ణా పుష్కరాలు
- కృష్ణమ్మను కుప్పానికి తెచ్చాను... మాట నిలబెట్టుకున్నాను

- రప్పా రప్పా రాజకీయాలంటే ఏంటో... పులివెందుల ప్రజలు వైసీపీకి చూపారు
- పోలవరం-బనకచర్లతో కరవు శాశ్వతంగా దూరం



- నదుల అనుసంధానంతో కలిగే లాభాలను తెలంగాణ నేతలు అర్థం చేసుకోవాలి
- స్త్రీ శక్తితో ఆటో డ్రైవర్లకు ఇబ్బంది ఉండదు... వారినీ ఆదుకుంటాం
- 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన కుప్పం ప్రజల రుణం తీర్చుకుంటా
- కుప్పం బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- పరమసముద్రం చెరువు వద్ద కృష్ణమ్మకు సీఎం జలహారతి
- 2014-19 మధ్య కాలం నాటి అసెంబ్లీలో జరిగిన చర్చ వీడియోను సభలో ప్రదర్శించిన సీఎం చంద్రబాబు





## కుప్పం అభివృద్ధికి ఎంవోయూలు

కుప్పం ప్రాంత అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో వివిధ సంస్థలతో 6 ఎంఓయూలు చేసుకున్నారు.
కుప్పం పరిధిలో వ్యర్థాల నుంచి సంపద కార్యక్రమం అమలు కోసం ఏజీఎస్- ఐటీసీతో ఒప్పందం
వ్యర్థాల సుస్థిర నిర్వహణపై ఇంటింటి ప్రచారం, పాఠశాలల్లో అవగాహనా కార్యక్రమాలను 15 ఏళ్ల పాటు నిర్వహించేలా ఒప్పందం.
కుప్పంలో మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేయటం, మహిళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులకు గ్రామీణ ప్రాంతాల్లో మార్కెటింగ్ అంశాలపై షీలీడ్స్ సంస్థతో ఒప్పందం
కుప్పం నియోజకవర్గంలో 10వేల మంది మహిళల్ని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయటంతో పాటు గ్రామీణ మార్కెట్లను అందిపుచ్చుకునేలా శిక్షణ ఇచ్చేందుకు ఎంఓయూ
కుప్పంలో ఫైబర్ బోర్డు ఉత్పత్తి కోసం కింగ్స్ వుడ్ డెకార్ ప్రైవేట్ లిమిటెడ్ తో ఎంఓయూ
రూ.1,100 కోట్ల పెట్టుబడితో మీడియం డెన్సిటీ ఫైబర్ బోర్డును ఉత్పత్తి చేయనున్న కింగ్స్ వుడ్ సంస్థ
ఈ యూనిట్ ఏర్పాటుతో 2012 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు
కుప్పంలో 2 సీటర్ ట్రైనింగ్ ఎయిర్ క్రాఫ్ట్ తయారీ యూనిట్ ఏర్పాటు చేసేందుకు ఒప్పందం చేసిన పయనీర్ క్లీన్ యాంప్స్ లిమిటెడ్
రూ.150 కోట్ల పెట్టుబడితో ఏడాదికి 70 నుంచి 100 శిక్షణకు ఉపయోగించే 2 సీటర్ విమానాలను తయారు చేయనున్న పయనీర్ యాంప్స్ లిమిటెడ్
మొత్తం 250 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్న పయనీర్ క్లీన్ యాంప్స్ లిమిటెడ్
బెంగుళూరుకు చెందిన స్పేస్ టెక్నాలజీ సంస్థ ఎత్రెయాల్ ఎక్స్ ప్లోరేషన్ గిల్డ్ సంస్థతో అవగాహనా ఒప్పందం
మీడియం లిఫ్ట్ లాంచింగ్ రాకెట్ రేజర్ క్రెస్ట్ ఎంకె-1 తయారీ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం అవగాహనా ఒప్పందం చేసుకున్న ఎత్రెయాల్
రూ. 500 కోట్ల పెట్టుబడిని మూడు దశల్లో పెట్టేలా కార్యాచరణ, మొత్తం 500 మందికి ఉద్యోగ అవకాశాలు
అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ హబ్ ఏర్పాటు చేసేందుకు రెడ్ బెర్రీ ఫుడ్ లాజిస్టిక్స్ తో ఒప్పందం
రూ.300 కోట్ల పెట్టుబడితో 15 వేల మందికి ఉపాధి కల్పించేలా ప్రతిపాదన సమర్పించిన రెడ్ బెర్రి ఫుడ్ లాజిస్టిక్స్ సంస్థ
మామిడి, జామ, టమాటో పల్పింగ్ యూనిట్లను ఏర్పాటు చేయనున్న రెడ్ బెర్రీ ఫుడ్ లాజిస్టిక్స్ తో ఒప్పందం.

**కుప్పం, మేజర్ న్యూస్:** "రాయలసీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్ సిద్ధం చేసుకున్నాం... అన్ని రంగాల్లోనూ సీమను అభివృద్ధి చేసేలా మా దగ్గర ప్రణాళికలు న్నాయి. దీంట్లో భాగంగానే రాయలసీమకు హంద్రీ-నీవా కాల్వల విస్తరణ ద్వారా కుప్పం చిట్ట చివరి భూములకు నీటిని అందించాం. రాయలసీమకు నీళు వస్తే వైసీపీకి జీర్ణం కాదు. వైసీపీకి నాటకాలు ఆడడం అలవాటు... ఎన్డీఏకు నీళ్లు తేవడం అలవాటు." అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శనివారం కుప్పం బ్రాంచ్ కెనాల్ వద్ద కృష్ణమ్మకు సీఎం చంద్రబాబు జలహారతి ఇచ్చారు. హంద్రీ-నీవా కాల్వల విస్తరణ ద్వారా కృష్ణా జాలాలు కుప్పం చివరి భూములకు చేరాయి. శ్రీశైలం నుంచి 738 కిలో మీటర్లు ప్రయాణించి కృష్ణమ్మ కుప్పానికి చేరుకుంది. దీంతో కుప్పం ప్రజల చిరకాల కోరిక నెరవేరింది. ఈ సందర్భంగా కుప్పంలో పర్యటించిన చంద్రబాబు తన నివాసం నుంచి కుప్పం బ్రాంచ్ కెనాల్ వద్దకు ఆర్టీసీ బస్సులో మహిళలు, రైతులతో కలిసి చేరుకుని జలహారతి ఇచ్చారు. సంప్రదాయ పద్ధతిలో పంచెకట్టుకుని కృష్ణమ్మకు జలహారతి అందించారు. వేద మంత్రోచ్చారణల మధ్య కృష్ణమ్మకు పసుపు, కుంకమ సమర్పించి జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా పరమ సముద్రంచెరువు సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'నన్ను 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ఆదరించిన నా కుప్పం నియోజకవర్గానికి కృష్ణా జలా లు తీసుకురావడంతో నా జన్మ ధన్యమైంది. నా సంకల్పం నెరవేరింది. నా ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. కృష్ణా పుష్కరాలు 2028లో వస్తుంటే కుప్పానికి మాత్రం రెండేళ్లు ముందే వచ్చాయి. కుప్పం ప్రజలు నన్ను ఇంటి బిడ్డగా ఆదరించారు. వారికి నేను ఏం చేసినా తక్కువే' అని చంద్రబాబు అన్నారు.

**ఎన్టీఆర్ సంకల్పాన్ని నెరవేర్చాం**

"ఆనాడు ధవళేశ్వరం, ప్రకాశం బ్యారేజ్ నిర్మాణంతో కాటన్ దొర... కృష్ణా, గోదావరి జిల్లాల పరిస్థితి మార్చేశాడు. అందుకే కాటన్ దొరను అక్కడి ప్రజలు ఆరాధిస్తారు. అలాగే ఎన్టీఆర్ కృష్ణా మిగులు జలాలు సీమకు తేవాలని సంకల్పం చేశారు. సీమను సస్యశ్యామలం చేయాలని కలలు కన్నారు. ఆ సంకల్పంతో 1999లో హంద్రినీవాను నేనే ప్రారంభించాను.' 2025 నాటికి పరమసముద్రానికి కృష్ణా జలాలు తెచ్చామని సీఎం చంద్రబాబు అన్నారు. 'శ్రీశైలం మల్లన్న పాదాల చెంత నుంచి కుప్పం మల్లన్న వద్దకు కృష్ణా జలాలను తెచ్చాం. గంగమ్మ కరుణించింది... కృష్ణమ్మ తరలి వచ్చింది ప్రతి చెరువుకు నీరిచ్చే బాధ్యత నాది." అని సీఎం హామీ ఇచ్చారు.

**టీడీపీకి నీటి విలువ తెలుసు...**

"నీటి విలువ తెలిసిన పార్టీ తెలుగుదేశం. వైసీపీ లాంటి పార్టీలకు నీటి విలువ, రైతు సమస్యలు ఎప్పటికీ తెలియవు. 100 రోజుల కార్యాచరణ లక్ష్యంతో రూ.3,850 కోట్లు మంజూరు చేశాం. కాల్వలు వెడల్పు చేశాం. నాలుగు నెలల్లో 40 టీఎంసీల నీరు తెచ్చాం. పది రిజర్వాయర్లను నింపాం. చెరువులను నింపుతున్నాం. సీమ జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందుతుంది. పరిశ్రమలకు కూడా నీరు లభిస్తుంది. వచ్చే ఏడాదికి చిత్తూరు చివరి భూములకు కూడా నీరందిస్తాం. పీలేరు, పుంగనూరు, చంద్రగిరి, పూతలపట్టు, చిత్తూరు, జీడీ నెల్లూరు నియోజకవర్గాల ప్రజలకు దీంతో ప్రయోజనం కలుగుతుంది. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ద్వారా వంశధార-పెన్నా నదుల అనుసం ధానం చేయవచ్చు. ఇదే జరిగితే రాయలసీమకే కాదు.. రెండు తెలుగు రాష్ట్రాలకు శాశ్వతంగా కరవు అనేదే ఉండదు. తెలంగాణ ప్రజలు, నేతలు కూడా నదుల అనుసంధానం వల్ల కలిగే ప్రయోజనాలను అర్థం చేసుకోవాలి.



**ఆటో డ్రైవర్లకూ అండగా ఉంటాం...**

"ఉచిత బస్సు ప్రయాణంతో ఆడబిడ్డలంతా సంతోషంగా ఉన్నారు. స్త్రీ శక్తితో ఆటో డ్రైవర్లు ఇబ్బంది పడకుండా చూస్తాం. వారిని కూడా ఆదుకుంటాం. ఆటో డ్రైవర్లకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేస్తాం. కుప్పాన్ని ఇతర రాష్ట్రాలకు కనెక్ట్ చేస్తూ పెద్ద ఎత్తున రహదారుల నిర్మాణం జరుగుతోంది. ప్రపంచంలోని టెక్నాలజీ నంతా కుప్పానికి తెస్తాను." అని చంద్రబాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల, చిత్తూరు జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

**కుప్పంలో సీఎం పర్యటన సైడ్ లెట్స్...**

చంద్రబాబు జలహారతి ఇస్తున్న సమయంలోనే కుప్పంలోని మొత్తం 60కు పైగా ప్రాంతాల్లో జలహారతులు కుప్పం ప్రజలు ఇచ్చారు. కుప్పంలోని తన నివా సం నుంచి ఆర్టీసీ బస్సులో ముఖ్య మంత్రి ప్రయాణించారు. మహిళ లు, రైతులతో కలిసి స్త్రీ శక్తి బస్సులో సీఎం వెళ్లారు. కుప్పం బ్రాంచ్ కెనాల్ వరకు మహిళలు, రైతులతో సంభాషిస్తూ బస్సులో సీఎం ప్రయాణించా రు. స్త్రీ శక్తి పేరుతో అందిస్తున్న ఉచిత బస్సు సదుపాయం ఎలా ఉందని మహిళలను అడిగిన చంద్రబాబు.. తాము ఎక్కడికి వెళ్లినా ఇబ్బంది లేకుండా... ఫ్రీ బస్సులో వెళ్తున్నామని మహిళలు చెప్పారు. హంద్రీ-నీవా నీళ్లు తొలిసారి కుప్పానికి వచ్చాయి.. కాల్వల్లో నీళ్లు చూశారా..? చెరువులు నిండాయా అంటూ చంద్రబాబు ఆరా తీశారు. తొలిసారి కుప్పానికి కృష్ణమ్మ వచ్చిందని... చాలా సంతోషంగా ఉందని రైతులు, మహిళలు చెప్పారు. ఇక సభకు హాజరయ్యే ముందు బోటులో పరమ సముద్రం చెరువులోకి వెళ్లి చెరువును పరిశీలించారు. ఇక సభలో 2014-19 మధ్య అసెంబ్లీలో సాగునీటి రంగంపై జరిగిన చర్చ వీడియోను సీఎం చంద్రబాబు ప్రదర్శించారు.




## ఘనంగా వినాయక నిమజ్జనం వేడుకలు

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం సుండి కండ్రిగ గ్రామంలో వినాయక నిమజ్జనం వేడుకలు శుక్రవారం రాత్రి ఘనంగా గ్రామస్తులు నిర్వహించారు. వినాయకుని లడ్డూ ప్రసాదం వేలం నిర్వహించగా గ్రామానికి చెందిన సుండి రామిరెడ్డి మనుమడు, సుధాకర్ రెడ్డి కుమారుడు నీలేశ్ రెడ్డి వేలంలో 7516 రూపాయలకు దక్కించుకున్నారు.

## చిన్నారి దొడ్డి కాల్వ వద్ద తెలుగు తమ్ముళ్ల జలహారతి



**శాంతిపురం, మేజర్‌న్యూస్:**

శాంతిపురం మండల పరిధిలోని చిన్నారి దొడ్డి కాల్వ వద్ద తెలుగు తమ్ముళ్లు జలహారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ్ యూనిట్ ఇంచార్జ్ లోకేష్ బివి సుధాకర్ సింగల్ విండో చైర్మన్ గోపాల్, రెస్కో డైరెక్టర్ బసవరాజు శరత్‌కుమార్, అనసూయ పంచాయతీ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, ఉదయ్ కుమార్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు విజయరామిరెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. నేతలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపు మేరకు కాల్వకు జలహారతి కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. జల వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలకు ఎంతైనా ఉందన్నారు. శనివారం కుప్పం పరమసముద్రం చెరువు వద్ద హంద్రీ నీవా సుజల స్రవంతి కుప్పం ఉప కాలువ వద్ద కృష్ణ జలాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జల హారతి ఇచ్చే కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## స్త్రీశక్తి విజయోత్సవ సభలో మహిళలకు వైద్య సేవలు



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. బాలకృష్ణ నాయక్ ఆదేశాల మేరకు, చంద్రగిరిలో నిర్వహించిన 'స్త్రీ శక్తి' విజయోత్సవ సభలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి మహిళలకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు కుసుమ, శిరీష వైద్య సేవలు పర్యవేక్షించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగిన ఈ వైద్య శిబిరాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ



డా. సిల్వియా సందర్శించి పరిశీలించారు. చిగురువాడ గ్రామానికి చెందిన అనురాధ అనే మహిళ కళ్లు తిరిగి పడిపోగా, వైద్య సిబ్బంది వెంటనే స్పందించి ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం 108 అంబులెన్స్ ద్వారా సీహెచ్‌సీకి తరలించారు. ఈ వైద్య శిబిరం కార్యక్రమంలో సూపర్వైజర్లు వాసుదేవ రెడ్డి, శ్యామల, ఎంఎల్‌హెచ్‌పీ నఫీసా, ఏఎన్‌ఎంలు గుర్రమ్మ, మోహన, మంజుల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.